


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 9 ఫిబ్రవరి 2026 | 13 పేజీలు




# ఖర్చులు భరిస్తాం...
# మీ వాళ్ళను రప్పించండి

- దూర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్ల కుటుంబాలకు అభ్యర్థుల గాలం
- పోలింగ్ తేదీ సమీపిస్తున్నకొద్దీ అభ్యర్థుల్లో పెరుగుతున్న టెన్షన్

సూర్య జగిత్యాల ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగిపోతుంది. స్థానికంగా అందుబాటులో ఉన్న ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం “వివిధ” ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఇక్కడ ఓటు హక్కు కలిగి ఉండి దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న ఓటర్లను రప్పించడం కోసం వారి కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి ప్రాధేయపడుతున్నారు. ఖర్చు మేం భరిస్తాం మనవాళ్లను రప్పించండి మాకు ఓటు వేయించండి అని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు నేటితో ప్రచారం ముగియనుండగా అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి పలు వార్డుల్లో విందులు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. 2లో

## గల్లీలో గెలిపిస్తేనే ఢిల్లీ నుండి పైసలు వచ్చేవి

- మోసపూరిత నాయకులను నమ్మవద్దు
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

సూర్య రాయికల్ (వివరాలు లోపలి పేజిల్లో)

## రెండేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రజలను మోసం చేసిన పాలనపై నిలదీయాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

సూర్య జమ్మికుంట (వివరాలు లోపలి పేజిల్లో)

## అభ్యర్థులను గెలిపించండి.. అభివృద్ధి నా బాధ్యత

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి (వివరాలు లోపలి పేజిల్లో)

## సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- మంత్రులు తుమ్మల, పొన్నం పిలుపు.
- మున్సిపల్ ఎన్నికలు అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధం
- నేతన్నల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అంబేద్కర్ చౌక్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్ 2లో

సూర్య రాజన్న సిరిసిల్ల



## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిల్లులు పెంచుతారు

- మున్సిపాలిటీని బిజెపికి అప్పగించండి
- అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

సూర్య చొప్పదండి



# సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## - మంత్రులు తుమ్మల, పొన్నం పిలుపు. - అంబేద్కర్ చౌక్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ భారీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించింది. ఈ సభలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి మద్దతుగా ప్రసంగించారు.రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన బతుకమ్మ చీరల బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసి కార్మికులను గట్టెక్కించిందని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన 13 వేల అంత్యోదయ కార్డులను బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపిస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి చరిత్ర సృష్టించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

### సిరిసిల్ల గెలుపు రాష్ట్రానికే కీలకం

**- మంత్రి తుమ్మల**

చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల మున్సిపాలిటీ గెలుపు రాష్ట్రానికి కీలకమన్నారు. సిరిసిల్ల తీర్పు కోసం రాష్ట్ర మొత్తం ఎదురు చూస్తుందని వెల్లడించారు.మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో కేటీఆర్‌కు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే సుమారు 1000 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కోటి మంది మహిళలకు చీరలను పంపిణీ చేస్తూ, సిరిసిల్ల నేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు.పదేళ్లు మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను కలవలేకపోయిన నేతన్నలు, గత రెండేళ్లలో వంద సార్లు మమ్మల్ని కలిసి పనులు చేయించు కున్నారని, ఈ ఎన్నికలు అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధం అని తుమ్మల వ్యాఖ్యానించారు.?సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కృషి వల్లే త్రిఫ్ట్ పథకం బాకీలు, ఇతర బకాయిలు విడుదల య్యాయని మంత్రులు కొనియాడారు. ఎమ్మెల్యేగా గెలిపించకపోయినా, మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే,ఎమ్మెల్యే కంటే పదింతలు అభివృద్ధి చేసే బాధ్యత మహేందర్ రెడ్డి తీసుకుంటారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలమల స్వరూపా తిరుపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనితతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# ఖర్చులు భరిస్తాం.... మీ వాళ్ళను రప్పించండి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంతేకాకుండా పోలింగ్ తేదీకి ముందు రోజు ప్రచారం చేయరాదు కాబట్టి ఆ రోజు మద్యం డబ్బులు పంపిణీకి రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఓటర్లకు ఇంటింటికి అభ్యర్థులు స్వయంగా వెళ్లి వారితో గతంలో ఉన్న పరిచయాలను నెమరు వేసుకుంటూ ఈసారి తమకే మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఓటర్ల మనోగతాన్ని తెలుసుకోవడం కోసం ఓటర్లకు సన్నిహితంగా ఉండే ఇతర వార్డులోని ఓటర్లను కూడా కలుసుకొని వారి ద్వారా చెప్పించుకుంటున్నారు. మనవారే కొంచెం చూడండి అని చెప్పాలని పక్క వార్డులు ఇతర ప్రాంతాల వాసులను కూడా ఫోన్ల ద్వారా కోరుతున్నారు. పలువురు అభ్యర్థులు తమ బంధు వర్గాన్ని మహారాష్ట్రలోని ముంబాయి భీవండి, రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి బందు వర్గాన్ని పెద్ద సంఖ్యలో రప్పించుకొని తమకు మద్దతుగా ప్రచారం చేపించుకుంటున్నారు. ప్రచారంలో జన సమీకరణ కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు చేసే ప్రచారం కొందరికి ఉపాధిగా మారింది. రోజువారి ప్రచారంలో పాల్గొనే కూలీలతో పాటు బ్యానర్లు కట్టడం, పోస్టర్లు అంటించడం, వాయిద్య కళాకారులు అందరికీ ఉపాధి దొరికినట్టు అయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు కొన్ని వార్డుల్లో అభ్యర్థులు అనుచరులకు కడుపునిండా మద్యం, బిర్యాని, చేతినిండా డబ్బులు దొరకడంతో ఉత్సాహంగా ప్రచారంలోపాల్గొంటున్నారు. నేటితో ప్రచారం ముగియనుండగా అభ్యర్థుల టెన్షన్తో జిల్లా రాజకీయాలు హీటెక్కినట్టు అయింది.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిల్లులు పెంచుతారు

## - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య చొప్పదండి**

పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇంటి బిల్లులు నల్ల బిల్లులు విద్యుత్ బిల్లులు పెంచుతారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు .ఈ మేరకుమున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిధి గా హాజరు అయ్యి , మాట్లాడారు. చొప్పదండి మున్సిపాలిటీ ను బీజేపీ కి అప్పగిస్తే కేంద్రం నిధులతో స్మార్ట్ చొప్పదండి గా మారుస్తానని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి మోడీతో మాట్లాడి నేరుగా చొప్పదండి అభివృద్ధికి నిధులను తీసుకొని వస్తానని అన్నారు తనను మోడీ స్వయంగా పంపించారని పేర్కొన్నారు కేంద్రం నిధులతో చొప్పదండి పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గుణవంతులని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ధనవంతులని అన్నారు గుణవంతులకు ఓటు వేసి గెలిపించుకుంటే



అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు మున్సిపల్ చైర్ పర్సన్ ను ప్రజలు కట్టబెట్టాలని అభివృద్ధి ఏంటో చూపిస్తానని తెలిపారు.పదేళ్లు అధికారం లో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏమి అబివృద్ధి చేయలేదని , అలాగే 2 ఏళ్లుగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అబివృద్ధి దూరంగా ఉందని అన్నారు మహిళలకు 2500 ఇవ్వడంలేదని కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వడం లేదని మహిళలకు స్కూటీలు ఇస్తామని అవి కూడా ఇవ్వడం లేదని అన్నారు, బిజెపినీ గెలిపిస్తే తగురుమామిడి ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిని స్థానంలో నూతన బ్రిడ్జి నీ తనే స్వయంగా తన నిధులతో నిర్మిస్తానని, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను డ్రైనేజీలను పూర్తిచేస్తామని , మినీ ట్యాంక్ బండ్, ప్రభుత్వ స్థలం లో క్రిడబివృద్ధికి స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ సురభి నవీన్ రావు మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, తోట కోటేష్,బిజెపి పార్టీ అభ్యర్థులు పెంచికుల రమాదేవి , చేపూరి హేమ, చిల్ల అర్చన,వడ్లూరి సుధాకర్,పెద్దేలి గీతాంజలి, సార్ల కనకయ్య, గుండేటి అనుదీపిక, రాజన్నల రాజు, దుంప వెంకటేష్, గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి,అనుకరి సాయి కృష్ణ , బత్తిని కవిత, జిట్టా మంగ, సంగ లహరిక కార్యకర్తలు నరేష్, కుమార్, శ్రీనివాస్, శివ, కళ్యాణ్ ,రామకృష్ణ ,మల్లేష్, సమర్ ,మహేష్ వేణు వార్డ్ కి చెందిన వ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# గెలుపు బాటలో గందె శ్రీనివాస్

## - 3వ వార్డులో గశీదె శ్రీనివాస్ విస్తృత ప్రచారం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీలోని మూడో వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గశీదె శ్రీనివాస్ వార్డు ప్రజలతో మమేకమై, అందరిని కలుపుకొని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండడంతో గెలుపు బాటలో శ్రీనివాస్ ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో గందె శ్రీనివాస్ తన సతీమణి గందె రాధికను పోటీకి నిలబెట్టగా మిగతా వారందరూ ఉపసంహరించుకోవడం తో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆమె హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా పని చేశారు. గందె శ్రీనివాస్ యువ నాయకుడిగా ఎదుగుతూ అన్ని వర్గాల వారిని కలుపుకుకొని పోయి హుజురాబాద్ అభివృద్ధి కోసం కృషి చేశాడు. మూడో వార్డుకు కొత్త వ్యక్తి అయిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ భర్తగా, యువ నాయకుడిగా హుజురాబాద్ పట్టణంలోని అందరికి ఆయన సుపరిచితుడు. ఆయన తండ్రి గందె సాంబయ్య హుజురాబాద్ లోని పాత తరం... కొత్త తరం అందరికి తెలిసినటువంటి వ్యక్తి. మూడో వార్డులో అభివృద్ధి మరింత చేయడం కోసం తాను పోటీ చేస్తున్నానని, మీ సహకారంతో మూడో వార్డును హుజురాబాద్ మున్సిపాలిటీలో ఉత్తమ వార్డుగా తయారు చేసేలా కృషి చేస్తానని వివరిస్తున్నారు. ఆయన వార్డు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తుండడంతో మూడో వార్డు ప్రజలు ఆయనను గెలిపించడానికి ముందుకు వస్తున్నారు.



# 18 వ వార్డులో ప్రతాప మంజులదే విజయం

## - ప్రజా బలంతో మరోసారి విజయం

**సూర్య, హుజురాబాద్**

18వ వార్డులో ప్రజల మద్దతుతో మొదటిసారి విజయం సాధించిన ప్రతాప మంజుల - కృష్ణ లు రెండవసారి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా ప్రతాప మంజుల - కృష్ణ లు ముందుకు వస్తుండడంతో వార్డు ప్రజలు వారికి మద్దతుగా నిలుస్తుండడంతో విజయం ఖాయమైంది. కౌన్సిలర్ గా ఉన్న మాములు వ్యక్తిగా ఉన్న ప్రతాప మంజుల - కృష్ణ లు మాత్రం అందరితో అనకువగా ఉంటూ అందరి సలహాలు, సూచనలు పాటిస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వార్డులోని సమస్యలను ప్రాధాన్యత క్రమంగా పరిష్కారం చేస్తూ వార్డు ప్రజల మనోభావాలను గెలుచుకున్నారు. డ్రైనేజీలు కానీ, సిసి రోడ్లు కానీ, వార్డులో వేయించడమే కాకుండా పరిశుభ్రం ఉండే విధంగా ఎప్పుడు మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ చేయించడం ప్రతాప మంజుల - కృష్ణ లకు అలవాటు. 365 రోజులు




ప్రజల సమస్యల కోసం పాటుపడుతున్న వారి కృషిని ప్రజలు గుర్తించడంతో మరోసారి కూడా ప్రతాప మంజుల - కృష్ణ లకు వార్డు ప్రజలు పూర్తి మద్దతునిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తాను చేసిన పనులు చెబుతూ మరోసారి అవకాశం ఇవ్వాలని వినయంగా మంజుల అడుగుతుండడంతో వార్డు ప్రజలు ఆమె ప్రజలకు సేవ చేసే ఉద్దేశాన్ని గుర్తించి మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ప్రజల మద్దతు ఉంటే ఎంత మంది పోటీ చేసిన గెలుపు మాత్రం ఆమెకే వరిస్తుందని రాజకీయ పండితులు అంటున్నారు.

# 16వ వార్డులో గెలుపు బాటలో జగనన్న

## - అధికార మార్పు కోరుకుంటున్న 16వ వార్డు ప్రజలు - జగనన్నకు పెరుగుతున్న ప్రజా మద్దతు

## - 16వ వార్డును అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా... - బిజెపి అభ్యర్థి గజ్జల జగన్

**సూర్య సిరిసిల్ల**









సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు సిరిసిల్ల పట్టణ కేంద్రంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి బిజెపి బలపరిచిన 16వ వార్డు అభ్యర్థి గజ్జల జగన్‌కు ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గజ్జల జగన్ మాట్లాడుతూ 16వ వార్డు అభివృద్ధి నా ఏకైక లక్ష్యం అని, మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను అని ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా భద్రత, స్వచ్ఛమైన వాతావరణం కోసం బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సిరిసిల్ల పట్టణానికి మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్, బాలాగౌడ్, బిజెపి నాయకులు, యువకులు, మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.







# 22వ వార్డులో బిఆర్ఎస్ జోరు

## - లైశెట్టి లావణ్య సంతోష్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ 22వ బిఆర్ఎస్ అభ్యర్థి లైశెట్టి లావణ్య సంతోష్ చేపట్టిన ప్రచారం ఒక ప్రభంజనంలో మారుతుంది. వార్డులోని ఇంటింటా తిరుగుతూ ప్రజల ఆశీర్వాదం తీసుకుంటూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ మహిళల్లో కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. లావణ్య సంతోష్ ప్రచారానికి స్థానిక యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. వార్డులో ఈ సారి బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం అని, లైసెట్టి లావణ్య సంతోష్ గెలుపు చారిత్రకం కాబోతుందని కార్యకర్తలు భీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.








# బోనమో... ముత్యాల పోచమ్మ...!

## - గంభీరావుపేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని దోసల గూడెం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత ముత్యాల పోచమ్మకు ప్రజలు బోనం ఎత్తారు. ఆదివారం ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనం తయారు చేసుకుని ఆలయానికి తరలి వెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. యువకుల కేరింతలు మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు. అందరూ పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఘనంగా శివయ్యకు మహా రుద్రాభిషేకం

**సూర్య రుద్రంగి**



మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర ఆయలంలో శివ స్వాములు, భక్తులు ఆదివారం వైభవంగా మహా రుద్రాబిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో వేదపండితులు ఉదయం నుంచి పూజలు, అభిషేకాలు లాంటి కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి కృపతో గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తులతో కలిసి శివ స్వాములు రుద్రాభిషేకం చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు పల్లికొండ రెడ్డి, సామ మోహన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం పొందిన మధుసూదన్ సన్మానించిన రెడ్డి సంఘం

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామానికి చెందిన వంచ మల్లారెడ్డి లక్ష్మి కుమారుడైన మధుసూదన్ రెడ్డికి ల్యాబ్ టెక్నీషియన్ ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సందర్భంగా తడగొండ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గ్రామ రెడ్డి సంఘం కార్యవర్గం, మాజీ కార్యవర్గం, పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# "మా అనాధ వృద్ధాశ్రమం"లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రం లోని మా అనాధ వృద్ధాశ్రమంలో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణ కుమారుడు డాక్టర్ అభినయ్ గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. వృద్ధాశ్రమానికి క్వింటాల్ బియ్యం అందజేసి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో అశ్విని హాస్పిటల్ ను స్థాపించి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ పేద్ద వైద్యానికి పట్టణాలకు వెళ్లకుండా పల్లె ప్రాంత ప్రజలకే సేవలందిస్తూ ప్రజల మన్నేలను పొందుతున్నారని,వృద్ధులకు అండగా ఉంటున్నందుకు అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగరంగ వైభావంగా స్వామివారి కళ్యాణం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది, ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, విశ్వనామా సంవత్సర మాఘ సప్తమి ఉదయం కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకలకు గ్రామస్తుల కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ జువ్వాడి ప్రభాకర్ రావు, గ్రామ సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కల్యాణ వేడుకలకు గ్రామస్తుల కాకుండా పుట్టపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# మాది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబం

## - జగిత్యాల పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు
## - అన్ని ఆలయాలకు, మసీదులకు నిధులు మంజూరు చేసాం

**సూర్య జగిత్యాల**

తమది మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబమేనని, తమ పూర్వీకులు కాంగ్రెస్ నాయకులుగా ఈ ప్రాంతానికి అనేక సేవలు అందించారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణ 12వ వార్డులో బోయినపల్లి ప్రశాంత్ రావు, 37వ వార్డులో కల్లెడ సునీత రాజేంద్ర ప్రసాద్, 39వ వార్డులో బొలుసాని శ్రీనివాస్,23వ వార్డు రంగు ఉష శ్రీ మహేష్, 4వ వార్డు క్యాదసు నవీన్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు. .26వ వార్డులో గొల్లపల్లి మాధవి చంద్రశేఖర్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, బలుమూరి వెంకట్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌లు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కోసం ధర్మసముద్రం,కొత్త బస్టాండు ఎస్ కే ఎన్ ఆర్ వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో వేసవిలో తాగునీరు కోసం ట్యాంకర్ల కోసం వేచి చూసే పరిస్థితి ఉండేదని



ప్రస్తుతం నీటి సమస్యకు పరిష్కారం చేపట్టామన్నారు. పట్టణంలో పార్కు లు, ఓపెన్ జిమ్, మార్కెట్ లను అభివృద్ధి చేయటం జరిగిందనీ పట్టణములో అన్ని ఆలయాలకు మజీద్ లకు నిధులు మంజూరు చేశామని, రాష్ట్రంలో అత్యధిక డబల్ బెడ్ రూం ఇండ్ల ను జగిత్యాలలో నిర్మించామని తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ముఖ్యమంత్రితో కలిసి పని చేస్తున్నానని జగిత్యాల అభివృద్ధి కి ఇప్పటివరకు 170 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందనీ అన్నారు. జగిత్యాల అంటే నేను అనే ఒక సీనియర్ నాయకులు అభివృద్ధి కి అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారన్నారు. ధరూర్, చల్గల్ బైపాస్ రోడ్డు రైల్వే గేట్ సమస్య తో ఎన్నో ఏళు, ధరూర్ క్యాంప్ వాటర్ ట్యాంక్ దశాబ్ద కాలంగా నిరుపయోగంగా ఉన్నాయనీ అన్నారు. మాతా శిశు ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఏర్పాటుతో బీద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందనీ పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా వారికి అన్ని వైద్య సౌకర్యాలు జిల్లా కేంద్రంలో కల్పించామన్నారు. తమదీ మొదటి నుండి కాంగ్రెస్ కుటుంబం అని, అందరితో మంచి సంబంధాలు ఉన్నాయి అని అందు వల్ల వారి సూచన మేరకు జగిత్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న అన్నారు. గత బి అర్ ఎస్ హయంలో చేసిన పనులకు పెండింగ్ బిల్లులు సర్పంచులకు, నాయకులకు, ఇప్పించ డం జరిగింది అని, రాజకీయాలకు అతీతంగా జగిత్యాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు.



# జగిత్యాల 9వ వార్డులో గెలుపు బాటలో మల్లవ్వ-తిరుమలయ్య

**సూర్య జగిత్యాల**

జగిత్యాల మున్సిపల్‌లో జరుగుతున్న ఎన్నికల్లో 9వ వార్డు నుండి పోటీ చేస్తున్న వనరాశి మల్లమ్మ తిరుమలయ్య తమ గత పనితీరుతో వార్డు ప్రజల మనల్ని పొంది గెలుపు బాటలో కొనసాగుతున్నారు. ఈ ప్రాంతం గతంలో ఎనిమిదో వార్డు జనరల్‌గా ఉండగా ప్రస్తుతం దీనిని రెండు వార్డులుగా విభజించారు. దీంతో 9వ వార్డుగా పునర్విభజన జరిగిన ఈ వార్డు జగిత్యాల పట్టణానికి శివారులో ఉండగా ఒకవైపు నర్సింగాపూర్ గ్రామ శివారు మరోవైపు దరూర్ గ్రామ శివారులు ఈ వార్డుకు హద్దులుగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో నూతనంగా కాలనీలు రూపొందడంతో ఈ ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్డు ఇతర మౌలిక వసతుల అవసరం చాలా ఉండేది. గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంత కౌన్సిలర్‌గా ఉన్న మల్లవ్వతిరుమలయ్య నిత్యం ఈ ప్రాంత మౌలిక వసతులపై దృష్టి సారించి నూతన డ్రైనేజీల నిర్మాణము సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు మల్లవ్వ తిరుమలయ్య తెలిపారు. అలాగే వార్డు లోని 1295 ఓట్లలో మెజార్టీ ఓట్లు సాధించి రెండోసారి మళ్లీ వార్డు




అభివృద్ధి చేసే అవకాశం తమకే దక్కుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. వార్డులో మౌలిక వసతుల కల్పనలో జగిత్యాల పట్టణంలోని తమ వార్డులోనే అత్యధికంగా పనులు నిర్వహించామని తెలిపారు. ఎన్నికలలో ఈ వార్డు జనరల్ మహిళ అయినప్పటికీ ఎస్సీ కమ్యూనిటీకి చెందిన తనను గత ఎన్నికలలో మాదిరిగానే మహిళల ఓట్లు మొత్తం తమకే వస్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధికి తమకు మరొకసారి అవకాశం ఇవ్వాలని మరింత అభివృద్ధి దిశలో తీసుకెళ్తామని మల్లవ్వ తిరుమలయ్యలు తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని మెప్మా భవనంలో ఆదివారం రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్లను పర్యవేక్షించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ధృవీకరణ చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశిత ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ కొనసాగిందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల సీల్‌లు, సీరియల్ నంబర్లను తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులతో బ్యాలెట్ పేపర్ల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో మహిళా సంఘాల భవనాలకు భూమి పూజ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం మహిళా సంఘ భవనాలకు సర్పంచి ముదాం రవి భూమి పూజ నిర్వహించారు. గ్రామానికి మూడు వివో మహిళా సంఘ భవనాలకు రూ: 10 లక్షల చొప్పున రూ: 30 లక్షలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేయించారు. మహిళా సంఘాల సభ్యులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిట్కూరి పెద్ద మల్లయ్య, ఏ ఎం సి డైరెక్టర్ ఎండి హఫీస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాదరవేని రాజు, పంచాయతీ కార్యదర్శి నర్సరెడ్డి, వార్డు సభ్యులు పొన్నం సుగంధ, చిన్న గౌడ్,గుంట మహేష్,పాలెపు హరీష్, ఎండి ముబీన్, రేహాన్, ముంజ జలెందర్ గౌడ్,శంకర్ గౌడ్,ద్యావతి గంగాధర్, అల్లే రాందాస్,నీలి భుమరెడ్డి, సురేష్ దోప్పాల రాజన్న, మారిశెట్టి మల్లేష్ ,బూర్గుల నవీన్, వెలుముల నవీన్, పిట్టల నరేష్, కేశవేణి మహేష్, రాములు,గుండేటి రమేష్, లలిత, సూర్యనారాయణ,సాదుల లయశ్రీ,వివో అధ్యక్షులు ముంజ లత, పడగంటి ఉష, చెట్టుపల్లి నాగేశ్వరి, దోప్పల లావణ్య, మాధవి, నాగరాణి, స్వరూప,మహిళలు సంఘ సభ్యులు వివోఏలు తదితరులు ఉన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెంకు చెందిన కురిసేశీగ సకెంధర్ (16) గత కొన్ని నెలల నుండి కడుపునొప్పితో బాధపడుతూ తన జీవితంపై విరక్తి చెంది శనివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని మృతుని తండ్రి కురిసెంగ మాను ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్ఐ రాజు తెలిపారు.

# కోరుట్ల పట్టణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**- నేను కోరుట్ల పట్టణానికి చెందిన వ్యక్తినే మీ బాగోగులు చూడటం నా బాధ్యత**

**- కోరుట్ల మున్సిపల్ విజయ సంకల్ప సభలో ఎంపీ ధర్మపురి అరవింద్**

**సూర్య కోరుట్ల**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ చౌరస్తా వద్ద, అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నిర్వహించిన రెండు కార్నర్ మీటింగ్‌లలో బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అభివృద్ధి నిధులు పట్టణాలు, గ్రామాల స్థాయి వరకు పూర్తిగా చేరాలంటే బీజేపీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గల్లీ అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ పాలన బీజేపీ చేతుల్లో ఉండాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నేను కోరుట్ల స్థానికుడినే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కాకుండా చూసుకుంటానని అన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేకపోవడం కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి భవిష్యత్ తరాలను భారానికి గురి చేసిందని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెట్టి, వాస్తవానికి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనంగా మార్చిందని వ్యాఖ్యానించారు. ఈ పాలకుల నిర్లక్ష్యానికి కారణం ప్రజలు మోసపోయి ఓటు వేయడమేనని, రాజకీయ పార్టీల మాటలను గుడ్డిగా నమ్మడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఇంకా ఎంతకాలం ప్రజలు ఇలా మోసపోవాలని ప్రశ్నించిన ఆయన, ఇప్పటికైనా ప్రజలు నిజాలను గుర్తించాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ పదవి బీజేపీ కైవసం అయితేనే కోరుట్ల పట్టణానికి నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పట్టణంలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ అనుప్ రావు, బీజేపీ నాయకులు, రుద్ర శ్రీనివాస్ అల్లాడి ప్రవీణ్, సుధా వేణి మహేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గణేష్, సంకు సుధాకర్, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధికి అభయ "హస్తం" ఇస్తూ...
## మూడవ వార్డులో కమల్ "విస్తృత ప్రచారం"

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల వేళ పెద్దపల్లి పట్టణంలోని 3వ వార్డులో ఎన్నికల సందడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మొలుగురి కమల్ తన ప్రచారంతో వార్డులో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. వార్డులోని ప్రతి గల్లీని చుట్టేస్తూ, ఓటర్ల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నారు.కేవలం ఓట్ల కోసమే కాకుండా, వార్డులోని క్షేత్రస్థాయి సమస్యలను అధ్యయనం చేస్తూ కమల్ సాగిస్తున్న యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. ఇంటింటికీ వెళ్తున్న ఆయనకు మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారు. వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల కొరత, మురికివాడల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇస్తూ దూసుకెళ్తున్నారు. తనను గెలిపిస్తే 3వ వార్డును పట్టణంలోనే ఒక ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం. హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డు రూపురేఖలు మారుస్తాను అని ఆయన విజ్ఞప్తి చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల వేళ కమల్ చేస్తున్న ఈ విస్తృత ప్రచారం ప్రత్యర్థుల్లో వణుకు పుట్టిస్తుండగా, వార్డు ప్రజలు మాత్రం ఈసారి మార్పు ఖాయం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## 32వ వార్డులో దూసుకుపోతున్న 'సింహం'..
### - మర్రిపల్లి జలజకు బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో 32వ వార్డు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిని మర్రిపల్లి జలజ సతీష్ సింహంలా దూసుకుపోతున్నారు. "అభివృద్ధే లక్ష్యం-ప్రజల సేవయే మార్గం" అనే నినాదంతో ఆమె చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది.వార్డులోని పలు కాలనీల్లో నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తు అయిన సింహం గుర్తుపై పోటీ చేస్తున్న జలజ, వార్డులోని ప్రతి గడపను తడుతూ ఓటర్లను అభ్యర్థిస్తు న్నారు. తనను గెలిపిస్తే 32వ వార్డు రూపురేఖలు మారుస్తాను అని జలజ హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సమస్యలపై నిరంతరం గళమెత్తే వ్యక్తిగా పేరున్న మర్రిపల్లి జలజ సతీష్‌కు వార్డు ప్రజల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాననే భరోసా కల్పిస్తుండటంతో ఓటర్లు ఆమె వైపు మొగ్గు చూపుతున్నారు.ప్రచార పొడవునా యువత మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జలజకు మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను తిప్పికొడుతూ, కేవలం అభివృద్ధి అజెండాతోనే ముందుకు సాగుతున్నారు. మర్రిపల్లి సతీష్ వ్యూహరచన, జలజకు ప్రజల మద్దతు వెరసి 32 వార్డులో సింహం గర్జించడం ఖాయమని పార్టీ వర్గాలు సైతం ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## 9వ వార్డులో కమల వికాసం
### - ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న బొల్లం అనిల్ కుమార్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు బీజేపీ అభ్యర్థి బొల్లం అనిల్ కుమార్ తన ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. తనదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తిస్తూ ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నారు. వార్డులోని ప్రతి గల్లీని, ప్రతి ఇంటిని పలకరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక ప్రజలు హారతులతో, ఘన స్వాగతం పలుకుతున్నారు. వార్డు అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, తనను గెలిపిస్తే 9వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ తో ముందుకు వెళ్తున్నారు. మురుగునీటి సమస్య, వీధి దీపాలు, మరియు సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని తెలుపుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు.గత పాలకులు వార్డు అభివృద్ధిని విస్మరించారు.. ప్రజల ఓట్లతో గెలిచి వార్డు ముఖచిత్రాన్ని మార్చని వారిని ఈసారి ఇంటికి పంపాల్సిందే" అంటూ పిలుపునిస్తున్నారు.అనిల్ కుమార్ పాదయాత్రకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతుండగా, యువత భారీ స్థాయిలో ర్యాలీలతో మద్దతు తెలుపుతున్నారు. "భారత్ మాతా కీ జై" "నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి" అనే నినాదాలతో వార్డు పరిసరాలు మారుమోగుతున్నాయి.వార్డులో అనిల్ కుమార్‌కు పెరుగుతున్న ప్రజాదరణ చూస్తుంటే, ఆయన విజయం లాంఛనమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. పార్టీ శ్రేణుల సమన్వయం, కార్యకర్తల ఉత్సాహం బీజేపీ క్యాంపులో కొత్త జోష్ నింపుతోంది.

## అభివృద్ధే అజెండా...
### - 28వ డివిజన్‌లో సింహం గుర్తుతో బద్రి రాజన్న దూకుడు ప్రచారం
### - సింహం గర్జనతో మార్పు మొదలు కాబోతోంది

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బద్రి రాజన్న తన ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ఉత్సాహంగా కొనసాగించడం కనిపించింది. సింహం గుర్తుపై పోటీ చేస్తున్న ఆయన, డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేయడంతో ఆయనకు విలేజ్ రామగుండం, పాముల పేట, రామగుండం పట్టణంలోని రామాలయం ఏరియా, పాత బజార్ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. డివిజన్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరతను ప్రస్తావించిన రాజన్న, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిదీపాలు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. అలాగే పేదల ఇళ్లకు అవసరమైన ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడమే కాకుండా ప్రభుత్వ పెద్దలతో కొట్లాడే దమ్ము.. ధైర్యం ఉన్న తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ స్వయం సహాయక సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యా-ఆరోగ్య రంగాల అభివృద్ధి తమ ప్రథమ కర్తవ్యమని ఆయన వెల్లడించారు. 28 వ డివిజన్ ప్రజల నమ్మకంతో గెలిచి, మాటలకే కాదు పనులకే ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా నిలుస్తానని బద్రి రాజన్న ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి కోరుకునే ప్రతి ఓటరు సింహం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన మరో మారు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా 28 వ డివిజన్‌ను వెనక్కి లాగిన రాజకీయాలకు చెక్.. సింహం గర్జనతో మార్పు మొదలు కాబోతోంది అంటూ స్థానిక ప్రజలు మాట్లాడుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



## 4వ వార్డులో 'కమలం' జోరు...
### - తూడి రవీందర్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు!

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి 4వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తుడి రవీం దర్ చేపట్టిన ప్రచారం ఒక ప్రభంజనంలా మారుతోంది. "మార్పు కావాలి - బీజేపీ రావాలి" అన్న నినాదంతో ఆయన వార్డులోని ప్రతి గడపను తడుతూ ప్రజలతో మమేకమవుతున్నారు.వార్డులోని పలు కాలనీలో ఇంటింటా తిరుగుతూ ప్రజల ఆశీర్వాదం తీసుకుంటూ కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రవీందర్ ప్రచారానికి స్థానిక యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, మంచినీటి కొరత సమస్యను గెలిచిన వెంటనే తీరుస్తానని హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. వార్డు అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో గత పాలకులు విఫలమయ్యారు. తనను ఒక్కసారి గెలిపిస్తే, కేంద్ర ప్రభుత్వ నిధులతో రూపురేఖలు మారుస్తాను హామీ ఇస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై వార్డులోని యువత ఎటువంటి పిలుపు లేకుండానే స్వచ్ఛందంగా కదిలి వస్తున్నారు. బిజెపి సిద్ధాంతాలకు, మోదీ నాయకత్వానికి ఆకర్షితులై తూడి రవీందర్ గెలుపును తమ బాధ్యతగా తీసుకుని పని చేస్తున్నారు. "వార్డులో ఈసారి కమలం జెండా ఎగరడం ఖాయం.. రవీందర్ గెలుపు చారిత్రాత్మకం కాబోతోంది" అని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి గెలిపిస్తుంది...
### - 8 వ వార్డు అభ్యర్థి కల్పన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, తాజా మాజీ కౌన్సిలర్ ఎరుకల కల్పన ప్రచారం హోరెత్తుతోంది. "అభివృద్ధే నా అజెండా..సేవ చేయడమే నా లక్ష్యం" అంటూ ఆమె వార్డులోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. గతంలో కౌన్సిలర్‌గా చేసిన పనులే తనను గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేస్తున్నారు.గత పదవీ కాలంలో వార్డులో చేసిన మౌలిక సదుపాయాల కల్పనను ప్రజలకు వివరిస్తూ, అసంపూర్ణంగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు మరో అవకాశం ఇవ్వాలని కల్పన కోరారు. "తాజా మాజీ కౌన్సిలర్‌గా ప్రజల కష్టసుఖాలు తనకు తెలు సు అని, వార్డులోని ప్రతి సమస్యపై అవగాహన ఉంది అని అందుకే ఈసారి 8వ వార్డును పట్టణంలోనే నంబర్ వన్ ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా" అని ఆమె హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా రంజక పథకాలు ప్రతి గడపకూ చేరాలంటే మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. కల్పన ప్రచారానికి వార్డు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆమెకు మద్దతు తెలుపుతుండడంతో మరోసారి కౌన్సిలర్ గా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కల్పన కోరారు.

## 49వ డివిజన్ "ఓటర్ల చూపు".. "పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి వైపు"..

**- "గెలుపు" బాటలో పయనిస్తున్న "పటేల్ పద్మ శ్రీ శ్రీనివాసరెడ్డి"**

**సూర్య కరీంనగర్.**



కరీంనగర్ నగర పాలక సంస్థ49వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థిని పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి గెలుపు బాటలో పయనిస్తున్నారు. డివిజన్లో మహిళలు ఓటర్లు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తుచేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాలప్రజలు కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థిని పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డిలకు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. డివిజన్లోని ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థిని పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి వెళ్లి స్వయంగా ఓటర్లను కలుస్తున్నారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిన ఘనత గురించి ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు సీసీ రోడ్లు తదితర సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నారు. ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఏ కాలనీకి వెళ్లిన మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ ఇంటిల్లిపాది ఓట్లన్నీ మీకే అంటూ భారీ మద్దతు పలుకుతున్నారు. డివిజన్లోని అన్ని కాలనీలలోకార్నర్ మీటింగ్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ కొత్త పథకాలపై సవివరంగా ప్రజలకు వివరిస్తున్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం చర్చిలో పాస్టర్ ల నుండి దీవెనలు తీసుకున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాల సంపూర్ణ మద్దతు లభించడంతో విజయం బాటలో పటేల్ పద్మశ్రీ శ్రీనివాసరెడ్డి పయనిస్తున్నారు.

## 51వ డివిజన్ "ఓటర్ల చూపు".. "ఎడమ విద్యాసాగర్ రెడ్డి వైపు"..

**- "గెలుపు" బాటలో పయనిస్తున్న "ఎడమ విద్యాసాగర్ రెడ్డి"....**

**సూర్య కరీంనగర్.**




కరీంనగర్ నగర పాలక సంస్థ51వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎడమ విద్యాసాగర్ రెడ్డి గెలుపు బాటలో పయనిస్తున్నారు. డివిజన్లో మహిళలు ఓటర్లు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తుచేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాలప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి ఎడమ విద్యాసాగర్ రెడ్డిలకు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. డివిజన్లోని ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎడమ విద్యాసాగర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి స్వయంగా ఓటర్లను కలుస్తున్నారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిన ఘనత గురించి ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు సీసీ రోడ్లుతదితర సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నారు. ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఏ కాలనీకి వెళ్లిన మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ ఇంటిల్లిపాది ఓట్లన్నీ మీకే అంటూ భారీ మద్దతు పలుకుతున్నారు. డివిజన్లోని అన్ని కాలనీలలోకార్నర్ మీటింగ్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ కొత్త పథకాలపై సవివరంగా ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాల సంపూర్ణ మద్దతు లభించడంతో విజయం బాటలో ఎడమ విద్యాసాగర్ రెడ్డి పయనిస్తున్నారు.

## సమస్యలపై పోరాడే వారిని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో సమస్యలపై పోరాడే అభ్యర్థులను ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి హుజురాబాద్ మామిండ్ల వాడ, సిటీ సెంట్రల్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిమానంతో తాను ఎమ్మెల్యేగా విజయం సాధించానని, నన్ను ఎన్నుకున్న ప్రజలకు సేవలందించే ఉద్దేశంతో మున్సిపాలిటీలో గులాబీ పార్టీ తరపున నిలుచున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. 15వ వార్డు నుండి యాదగిరి నాయక్, 2వ వార్డు నుండి సమ్రీన్ - గఫార్, 16వ వార్డు నుండి మారేపల్లి సుశీల, 17వ వార్డు నుండి బాబా షరీఫ్ ఉద్దీన్ (ఇమ్రాన్) లను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి ప్రభుత్వంలో వచ్చిన తర్వాత వాటిని మరిచిపోయి ప్రజలను మోసం చేసిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పొరపాటున మనం గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని నిలదీసే అధికారం ఉండదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్, బిజెపి లను ఈ ఎన్నికల్లో ఓడించి నిజమైన ప్రజాసేవకులను గెలిపించాలని అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా చైర్ పర్సన్ మీ అభిమాన నాయకురాలు అవుతుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలకు మోసపోకుండా బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, అభ్యర్థులు మారేపల్లి సుశీల యాదగిరి నాయక్, బాబా షరీఫ్ ఉద్దీన్ (ఇమ్రాన్), సమ్రీన్ గఫార్, నాయకులు కల్లేపల్లి రమాదేవి, అంజదుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## 22 డివిజన్ "ఓటర్ల చూపు".. "గుండాటి శ్రీనివాస్ రెడ్డి వైపు"..

**- "గెలుపు" బాటలో పయనిస్తున్న "శ్రీనివాసరెడ్డి"....**

**77 సూర్య కరీంనగర్.**



కరీంనగర్ నగర పాలక సంస్థ 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు బాటలో పయనిస్తున్నారు. డివిజన్లో మహిళలు ఓటర్లు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తుచేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాలప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి గుండాటి శ్రీనివాస్ రెడ్డిలకు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. డివిజన్లోని ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి వెళ్లి స్వయంగా ఓటర్లను కలుస్తున్నారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిన ఘనత గురించి ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లో అసంపూర్తిగా ఉన్న



డ్రైనేజీలు సీసీ రోడ్లుతదితర సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నారు. ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఏ కాలనీకి వెళ్లిన మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ ఇంటిల్లిపాది ఓట్లన్నీ మీకే అంటూ భారీ మద్దతు పలుకుతున్నారు. డివిజన్లోని అన్ని కాలనీలలోకార్నర్ మీటింగ్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ కొత్త పథకాలపై సవివరంగా ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాల సంపూర్ణ మద్దతు లభించడంతో విజయం బాటలో శ్రీనివాసరెడ్డి పయనిస్తున్నారు.

## 19వ డివిజన్ "ఓటర్ల చూపు".. " కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డివైపు"..

**- "గెలుపు" బాటలో పయనిస్తున్న "కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డి"....**

**సూర్య కరీంనగర్..**



కరీంనగర్ నగర పాలక సంస్థ19వ డివిజన్ స్వతంత్రఅభ్యర్థి కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డి గెలుపు బాటలో పయనిస్తున్నారు. డివిజన్లో మహిళలు ఓటర్లు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ స్వతంత్ర అభ్యర్థి ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాలప్రజలు కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డి లకు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. డివిజన్లోని ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి స్వయంగా ఓటర్లను కలుస్తున్నారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిన ఘనత గురించి ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు సీసీ రోడ్లుతదితర సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నారు. ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో సోమవారం ప్రచారం చివరి రోజు కావడంతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఏ కాలనీకి వెళ్లిన మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ ఇంటిల్లిపాది ఓట్లన్నీ మీకే అంటూ భారీ మద్దతు పలుకుతున్నారు. డివిజన్లోని అన్ని కాలనీలలోకార్నర్ మీటింగ్లు పెట్టి హామీలపైసవివరంగా ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల కుల సంఘాల సంపూర్ణ మద్దతు లభించడంతో విజయం బాటలో కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డిపయనిస్తున్నారు.

## సింహం గుర్తుతో గెలుపే లక్ష్యంగా గట్టు రాకేష్ ముమ్మర ప్రచారం

**సూర్య, జమ్మికుంట రూరల్**



ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో 29వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వార్డు అభ్యర్థి గట్టు రాకేష్ తన కేటాయించిన 'సింహం' గుర్తుతో ప్రచార రంగంలో దూసుకుపోతున్నారు. ఆదివారం వార్డులోని ప్రధాన వీధుల్లో పర్యటించిన ఆయనకు స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి తన ప్రాధాన్యత అని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటికీ తిరుగుతూ 'సింహం' గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తానని ఓటర్లకు వివరించారు. యువత, మహిళల నుంచి గట్టు రాకేష్‌కు విశేష స్పందన లభిస్తుండటంతో ప్రచారంలో జోష్ కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

### గెలుపు తీరాలకు చేరువలో

# 44 వార్డు అభ్యర్థి తూముల వజ్రమ్మ ...



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల వేడి రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 44 వార్డులో బరిలో నిలిచిన అభ్యర్థి తూముల వజ్రమ్మ ప్రచారంలో వేగం వేగం పెంచుతూ దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం వీధి సమావేశాలు ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పెద్దగా వింటూ తాను కార్పొరేటర్ గా గెలిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. ప్రచారంలో భాగంగా యువత మహిళలు వృద్ధులతో ప్రత్యేకంగా సమావేశం అవుతూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తానని తెలిపారు. తూముల వజ్రమ్మ ప్రచారానికి వాడు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ సందర్భంగా 44 వార్డు అభివృద్ధి నా ఏకైక లక్ష్యం అని మాటలకే పరిమిత కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కార్పోరేటర్‌గా నిలుస్తాను అని భీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో యువకులు మహిళలు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు. ప్రజల్లో 44 డివిజన్లో సింహం గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరుతూ తూముల వజ్రమ్మ విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.




# 34వ వార్డులో 'హస్తం' జోరు..

### - అనుభవం అభివృద్ధి ఆయుధంగా.. - ఉప్పు స్వరూప ముమ్మర ప్రచారం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో 34 వ వార్డులో హస్తం జోరు కొనసాగుతుంది. హస్తం అభ్యర్థి ఉప్పు స్వరూప తనదైన ప్రచారంతో దూసుకుపోతున్నారు. వార్డులో నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు హారతులతో, యువత జై కాంగ్రెస్ నినాదాలతో వార్డును హోరెత్తిస్తున్నారు. గతంలో కౌన్సిలర్‌గా ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. గతంలో కౌన్సిలర్‌గా చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ ప్రచార జోరు కొనసాగిస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేయడంతో పాటు ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడతానని ప్రజలకు స్పష్టమైన హామీ ఇస్తున్నారు.కేవలం ఎన్నికలప్పుడే వచ్చే వ్యక్తులకు, ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉండే తనకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు. మహాలక్ష్మి పథకం, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా పేద కుటుంబాలకు కలుగుతున్న లబ్ధిని వివరిస్తూ మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పాలన మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదని హామీ ఇస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు.వార్డులో ప్రచారం సాగుతుండగా మహిళలు ఇంటింటికీ నీరాజనాలు పలికారు. "మా కౌన్సిలర్ – మా స్వరూపక్క" అంటూ యువత నినాదాలతో హోరెత్తించారు. వార్డులో మహిళా ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉండటం, స్వరూప పట్ల ఉన్న సానుకూల పవనాలతో ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అయినట్లే అని తెలుస్తుంది.

# 21వ వార్డులో దూసుకుపోతున్న 'హస్తం'..

### - చైర్మన్ అభ్యర్థిగా మల్లయ్యకు జననీరాజనం!

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా 21వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నూగిళ్ళ మల్లయ్య ప్రచారం సునామీని తలపిస్తోంది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగానే కాకుండా, రాబోయే మున్సిపల్ చైర్మన్ రేసులో మల్లయ్య పేరు ప్రముఖంగా వినిపిస్తుండటంతో ఈ వార్డుపై పట్టణ ప్రజలందరి దృష్టి నిలిచింది.కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న నూగిళ్ళ మల్లయ్య తన ప్రచారంతో వార్డులో దూసుకుపోతున్నారు. వార్డులోని పలు కాలనీల్లో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారానికి ఓటర్ల నుండి విశేష స్పందన లభిస్తోంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అనుచరులతో కలిసి మల్లయ్య ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. వార్డులోని డ్రైనేజీ సమస్యలు, సిసి రోడ్ల నిర్మాణం, తాగునీటి ఎద్దడిని పరిష్కరిస్తానని, 21వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇస్తున్నారు. "మున్సిపల్ చైర్మన్" అభ్యర్థిగా కూడా ఆయన పేరు ప్రచారంలో ఉండటంతో, వార్డు ప్రజలు మల్లయ్యకు బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు హారతులు పట్టి ఆయనకు ఘనస్వాగతం పలుకుతున్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నూగిళ్ళ మల్లయ్య వార్డు ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు. వార్డులో మల్లయ్యకు వస్తున్న ఆదరణ చూస్తుంటే ఆయన విజయం నల్లేరుపై నడకేనని విశ్లేషకులు భావిస్తున్నారు. పట్టణ అభివృద్ధిపై ఆయనకు ఉన్న అవగాహన, పార్టీలో ఆయన సీనియారిటీని బట్టి ఆయన చైర్మన్ పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# 12వ వార్డులో 'దొడ్డుపల్లి' ప్రచార పర్వం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల వేళ పెద్దపల్లి పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ కోటగా మారుతోంది. ఆ పార్టీ అభ్యర్థి దొడ్డుపల్లి జగదీష్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం వార్డులోని ప్రధాన వీధులు, కాలనీల్లో నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. దొడ్డుపల్లి జగదీష్ వెంటే మేము న్నామంటూ ఓటర్లు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ప్రచారంలో భాగంగా జగదీష్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు. వార్డులో డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల కొరతను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.అందుబాటులో ఉంటూ గెలిచిన తర్వాత కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, మీ వద్దకే పాలనను తీసుకొస్తాను అని జగదీష్ పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం మున్సిపాలిటీలోనూ కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జగదీష్ చేస్తున్న ప్రచారంలో యువత, వార్డు మహిళలు బ్రహ్మరథం పడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రచారంలో ఉత్సాహం నింపుతున్నారు. ప్రచారంలో జగదీష్ కు లభిస్తున్న స్పందన చూసి భారీ మెజారిటీతో గెలుస్తారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆశీర్వదించండి... వార్డులను అభివృద్ధి చేస్తాం...

### - 5వ వార్డు అభ్యర్థి వేముల నాగలక్ష్మి రాజేష్, - 14వ వార్డు అభ్యర్థి వేముల రమాదేవి.

**సూర్య ధర్మపురి**



ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో మమ్మల్ని ఆశీర్వదించి గెలిపిస్తే మన ధర్మపురిలోని వార్డులను అభివృద్ధి చేస్తామని 5వ వార్డు అభ్యర్థి వేముల నాగలక్ష్మి రాజేష్, 14వ వార్డు అభ్యర్థి వేముల రమాదేవి వార్డు ప్రజలను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏడవ వార్డు నుండి విజయం సాధించిన నాగలక్ష్మి మున్సిపల్ లో ఫ్లోర లీడర్ గా కొనసాగారు. తన వార్డులోనే కాకుండా పట్టణంలోని పలు వార్డుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారు. నేడు



కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నమ్మిన వారుగా పేరు తెచ్చుకున్నారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. నిరంతరం ప్రజల సేవకై పోరాటం చేసిన తమను ఆశీర్వదించి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. మంత్రి అడ్లూరి సహకారంతో తమ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సేవకై నిరంతరం పాటుపడే వేముల నాగలక్ష్మి రాజేష్, వేముల రమాదేవి లను కాదని వేరే వారికి ఎందుకు ఓటు వేస్తామని వార్డు ప్రజలు అనుకోవడం ఇక్కడ విశేషం.

# డప్పు చప్పులతో కళాకారుల నడుమ ఇంటింటి ప్రచారం.

### - 16వ డివిజన్‌లో BRS జోరు.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

16వ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా డప్పు చప్పులతో కళాకారులతో కలిసి BRS పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటికీ (డోర్ టు డోర్) తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. ప్రజల ఆశీర్వాదంతో తనను గెలిపించాలని అభ్యర్థి కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన BRSప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ, సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను రద్దు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.అలాగే, సింగరేణిని నాశనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ కార్పొరేటర్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా దీ=నా పార్టీ అభ్యర్థి మందల రమ – కిషన్ రెడ్డి బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్ 4 కార్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.





# రెండేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

## - ప్రజలను మోసం చేసిన పాలనపై నిలదీయాలి - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, జమ్మికుంట**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేయకుండా కాలం వెళ్లదీస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.జమ్మికుంట పట్టణంలోని 12, 22, 23, 24, 25, 30, 15వ వార్డుల్లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల వార్డు స్థాయి ప్రచార సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలారా... ఒక్కసారి నిజంగా ఆలోచించండి.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేశారా?" అని ప్రశ్నించారు. రైతుబంధు ఇప్పటివరకు రాలేదు తులం బంగారం హామీ మాటే మాయమైంది వృద్ధులకు 4,000 పెన్షన్ లేదు



వడ్లకు500 బోనస్ అందలేదు మహిళలకు 2,500 ఆర్థిక సాయం ఏమైంది బతుకమ్మ చీరల జాడే లేదని విమర్శించారు"420 హామీలు ఇచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలి?" అని ఎమ్మెల్యే నిలదీశారు.రైతులు -- కార్మికులు -- యువతకు అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలు కూడా సకాలంలో అందించలేని స్థితిలో ఉందని, రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యే ఎండగట్టారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జమ్మికుంట ప్రజల కనీస అవసరాలపై హామీ జమ్మికుంట పట్టణ అభివృద్ధి,తాగునీరు – – డ్రైనేజీ -- రోడ్లు,పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల గృహాల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు."ఎన్నికల సమయంలో మీ ఇంటి ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను వారి హామీలపై గట్టిగా ప్రశ్నించండి. మాయమాటలు నమ్మొద్దు" అని ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. "మన తెలంగాణను కాపాడుకోవాలంటే,హుజురాబాద్ నియోజకవర్గ గౌరవం నిలబెట్టాలంటే, జమ్మికుంట అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి

## - 25వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి వెన్నంపల్లి లావణ్య

**సూర్య, హుజురాబాద్**

రాజకీయ కుటుంబ నేపథ్యం లేకున్నా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చిన తనను 25వ వార్డు ప్రజలు అభిమానంతో మూడుసార్లు గెలిపించారని, ఈసారి మహిళలకు వార్డు కేటాయించడంతో తన వెన్నంపల్లి లావణ్యను పోటీలో నిలబెట్టానని, మరింత అభివృద్ధి కోసం ఆమెను ఆశీర్వదించాలని మాజీ కౌన్సిలర్ వెన్నంపల్లి (పాల) కిషన్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు నా సతీమణి వెన్నంపల్లి లావణ్య వచ్చిందని అన్నారు. మూడుసార్లు నిరాటంకంగా మీ అభిమానంతో ప్రోత్సాహంతో మద్దతుతో తాను విజయం సాధించి వార్డులో అనేక సమస్యలను పరిష్కరించానని అన్నారు. 25 వ వార్డులో ప్రతి ఏరియాలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు పోల్స్, నల్ల కనెక్షన్ల, అర్హత ఉన్న వారికి రేషన్ కార్డ్స్, అర్హత ఉన్న వారికి ఎంత మంది ఉంటే అంత మందికి పింఛన్లు అందించడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్ రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అందించానని అన్నారు. ఇంతే కాకుండా వార్డులో ఎవరికి ఆపద వచ్చిన, శుభకార్యమైన,




ఆ శుభకార్యమైన అందుబాటులో ఉన్న విషయమే అందరికి గుర్తుండే ఉంటుంది. అనంతరం అభ్యర్థిని వెన్నంపల్లి లావణ్య మాట్లాడుతూ... మూడు పర్యాయాలు ప్రజల అభిమానంతో విజయం సాధించిన తన భర్త కిషన్ మార్గ దర్శకంలో ఆయన చూపిన సేవ గుణాన్ని నేను వంట పట్టుకున్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచనలకు వార్డులోని వివిధ కాలనీల పెద్ద మనుషులు సూచించిన విధంగా పనులు నిర్వహిస్తూ 25వ వార్డును మున్సిపాలిటీలో అత్యుత్తమ వార్డుగా నిలబెట్టడంలో నేను కృషి చేస్తానని అన్నారు. నా భర్త కిషన్ కు మీరు ఎలా ప్రోత్సాహం మద్దతు ఇచ్చారో మహిళ రిజర్వేషన్ పరంగా తనకు అవకాశం వచ్చిందని ఇదే తరహా మద్దతు నాకు ఇవ్వాలని ఆమె కోరింది. కాగా వార్డులో అన్ని సమస్యలను పరిష్కరిస్తూ అందరికి చేదోడు వాదుదోడుగా ఉండే వెన్నంపల్లి కిషన్ లావణ్య దంపతుల పట్ల వార్డు ప్రజలు పూర్తి సంతృప్తితో ఉండడంతో వారి గెలుపు సులభం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పదవీకాంక్షతో, పదవి వ్యామోహాలతో కాకుండా సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన వెన్నంపల్లి లావణ్య కిషన్ లకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

# 22వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

## - గెలుపు దిశలో వడ్లూరి శ్రీలేఖ

**సూర్య, హుజురాబాద్**

తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని హుజురాబాద్ మున్సిపాలిటీ 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వడ్లూరి శ్రీలేఖ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆమె తండ్రి  మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ చేసిన పనులు, ఆయన పలుకుబడి ఆమె గెలుపుకు ప్రధానంగా కారణమవుతున్నాయి. విద్యావంతురాలైన శ్రీలేఖ 22వ వార్డులో స్వతంత్రంగా కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. తన తండ్రి హుజురాబాద్ మున్సిపాలిటీని ఊహించనశీతా అభివృద్ధి చేశారని, తాను సైతం తండ్రి, ఇతర అనుభవజ్ఞులైన వ్యక్తుల సూచనలు, సలహాలు తీసుకొని హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె ఓటర్లకు వివరిస్తుంది. రాజకీయాల్లోకి మహిళలు రావడం తక్కువ అని, కానీ తాను విద్యావంతురాలు అయినందువల్ల స్వతంత్రంగా ఆలోచించే శక్తి ఉందని, ఏది మంచి.... ఏది చెడు.... ఆలోచించి ప్రజలకు అవసరమైన మంచిదైన కార్యక్రమాలను ప్రాధాన్యత క్రమంగా చేపట్టడంలో ముందు ఉంటానని ఆమె వివరిస్తున్నారు. రాజకీయాలంటే తెలియని వాళ్లకు ముళ్ళ కిరీటంలా కనబడుతుందని, కానీ పనిచేసే వారికి, మంచి చేయాలనే వ్యక్తులు అంకితభావంతో పనిచేస్తే అది కిరీటంగా ఉంటుందని పలువురు అంటున్నారు. వార్డులో



ఎంత మంది పోటీ ఉన్న పట్టించుకోనని, గెలుపు కోసం నిరంతరం తండ్రి మార్గదర్శకంలో ముందుకు నడుస్తున్నానని, ప్రజల మద్దతుతో తాను విజయం సాధిస్తానని శ్రీలేఖ ధీమా వ్యక్తం చేసింది.

# గల్లీలో గెలిపిస్తేనే ఢిల్లీ నుండి పైసలు వచ్చేవి

## - మోసపూరిత నాయకులను నమ్మవద్దు

## - నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

**సూర్య,రాయికల్**




గల్లీలో అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకులను గెలిపిస్తేనే, ఢిల్లీ నుండి పైసలు వచ్చేవి అని, మోసపూరిత నాయకులను నమ్మవద్దని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్అన్నారు.రాయికల్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్టీ అభ్యర్థులతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధాలు ఆడే కాంగ్రెస్ కాకుండా,అవినీతికి పాల్పడ్డ బి ఆర్ ఎస్ కాకుండా,అభివృద్ధి చేసే బిజెపిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నాడో తనకు తానే తెలియదని, ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు.అవినీతి పాలనా కాకుండ అభివృద్ధి చేసే బీజేపీ ని గెలిపించాలని అన్నారు. రాయికలు పట్టణంలో డిగ్రీ కళాశాల, రోడ్లు,డ్రైనేజి అభివృద్ధి చెందాలంటే బీజేపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.రాయికల్ మున్సిపల్ లో బిజెపి జెండా ఎగురవేయాలని అభివృద్ధికి అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబురాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి,పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, రాయికల్ మున్సిపల్ ఎలక్షన్ ఇంచార్జ్ ముత్యంరెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు దూరిశెట్టి మమత,రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్,జిల్లా,మండల పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో

# శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు

## - పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (Model Code of Conduct) అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీల్లో ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల అమలు కోసం జిల్లా వ్యాప్తంగా 4 స్టాటిక్ సర్వేలెన్స్ టీములు (SST), 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు (FST) నిరంతరం పని చేస్తున్నాయని సీపీ తెలిపారు. గత ఎన్నికల నేరస్థులు మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహ వ్యక్తులను గుర్తించి వారిని ఇప్పటికే బైండ్ ఓవర్ చేస్తున్నట్లు సీపీ తెలిపారు. జిల్లాలో వ్యక్తిగత లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు తక్షణమే వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని ఆదేశించి, వందశాతం డిపాజిట్ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు సీపీ తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్లోని 66 వార్డులను వివిధ క్లస్టర్లుగా విభజించామని, ఏదైనా సమస్య తలెత్తితే నిమిషాల్లో స్పందించేలా మల్టిపుల్ పెట్రోలింగ్ పార్టీలను రంగంలోకి దించినట్లు వెల్లడించారు. బందోబస్తు ప్రణాళికలో భాగంగా ప్రతి రెండు రూట్లకు ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని, ప్రతి నాలుగు రూట్లకు ఒక ఏసీపీ స్థాయి అధికారిని పర్యవేక్షకులుగా నియమించినట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో 25 శాతం కేంద్రాలను 'క్రిటికల్' (సున్నితమైనవి) గా గుర్తించామని, అక్కడ వెబ్ కాస్టింగ్ మరియు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్లు, ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలపై పోలీసు శాఖ తరపున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు.ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసు వారికి సహకరించాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

# అభ్యర్థులను గెలిపించండి.. అభివృద్ధి నా బాధ్యత

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం హోరెత్తుతుంది. ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వార్డు వార్డునా సుడిగాలి పర్యటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ పర్యటనలో ఆయన 3వ వార్డు అభ్యర్థి మొలుగూరి కమల్, 5వ వార్డు గుజ్జుల కుమార్, 10వ వార్డు అక్కపల్లి సుజాత-క్రాంతి కుమార్, 11వ వార్డు పూదరి అనూష-మహేందర్, 19వ వార్డు నల్లాల పద్మ, 20వ వార్డు బండి రమ్యకృష్ణ, 22వ వార్డు ఉప్పు స్వరూప-రాజు, 25వ వార్డు బూత్కూరి జానవి, 26వ వార్డు సుధమల్ల అమ్రేష్, 30వ వార్డు సాజిదా భానులతో పాటు ఇతర అభ్యర్థుల తరపున ఇంటింటికీ తిరుగుతూ,గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఓటర్లు తీసుకుంటే, పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను భుజాన వేసుకుంటానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ.10 ఆరోగ్యశ్రీ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం,బస్సు డిపో, బైపాస్ రోడ్డు మరియు సన్న బియ్యం వంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయింపు చేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ,ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చే విపక్షాల మాయమాటలను నమ్మవద్దని,ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రచార వాతావరణాన్ని హోరెత్తించారు.

# రామగుండం నగర భవిష్యత్తుకు బీజేపీనే భరోసా

## - 52వ డివిజన్ లో బీజేపీ విజయం ఖాయమనే సంకేతాలు

## - రాజేష్ కుమార్ శర్మకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు.. ఆశీర్వాదం

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లో కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి నిధులపై మాత్రమే ఆధారపడి అభివృద్ధి పనులు కొనసాగించడం జరుగుతుందని, ఇటువంటి పరిస్థితుల్లో రామగుండం నగరానికి బిజెపి పార్టీ భరోసా అనే విషయాన్ని ప్రజలు గమనించాలని మహరాజ్‌గంజ్ (గోషామహల్) మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం 52 వ డివిజన్ బిజెపి పార్టీ అభ్యర్థి రాజేష్ కుమార్ శర్మకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రెండు రోజుల తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గోదావరిఖని పట్టణంలో బీజేపీకి అనుకూల వాతావరణం నెలకొంటోందని అన్నారు. ముఖ్యంగా రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రవాణా వంటి కీలక రంగాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను



విడుదల చేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఇంకా ఎక్కువ నిధులు తీసుకురావడమే కాకుండా, గల్లీ రోడ్ల నుంచి ప్రధాన జంక్షన్ల వరకు నాణ్యమైన రోడ్ల నిర్మాణం, చెత్త సమస్యకు పరిష్కారంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి, పచ్చని పార్కుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం, స్టేషన్ల ఆధునీకరణతో రవాణా సౌకర్యాలు మరింత బలోపేతం అయ్యాయి అంటే అది బిజెపితోనే అనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయల కేంద్ర నిధులు వినియోగించబడటం బీజేపీ పాలనకు ప్రత్యేక గుర్తింపుగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజేష్ కుమార్ శర్మకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు.. ఆశీర్వాదం పెరుగుతోంది. రామగుండం నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ మున్సిపల్ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలనే చర్చ పట్టణమంతా జోరుగా సాగుతోంది. ఇటువంటి తరుణంలో 52 వ డివిజన్ నుంచి బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజేష్ కుమార్ శర్మ గెలుపు ఇక లాంఛనమే అని ఆ డివిజన్ ప్రజలు చర్చించుకోవడం కనిపించింది. ఇంకా ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రాజమౌళి గౌడ్, వీరేంద్ర సింగ్, సుదర్శన్ రాథోడ్ తోపాటు బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఖాయం

## - జమ్మికుంట ఇన్చార్జ్ సిఎన్ రెడ్డి

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణం లోని 30 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు గాను మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన జిహెచ్ఎంసి కార్పొరేటర్ సిఎన్ రెడ్డి విస్తృత ప్రచారాన్ని నిర్వహించడంతోపాటు ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచిన కాంగ్రెస్కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే గా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా మరిచిపోయి ఇప్పుడు ఓ సైకోలాగా మారి పిచ్చి పిచ్చి ప్రవర్తనతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ప్రజలు సైతం ఎమ్మెల్యే తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారని వార్డులలో ఉన్న ప్రజలు తనతో ప్రత్యక్షంగా చెప్పినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ఇంటింటికి వెళ్లి వివరించినప్పుడు ప్రజలే తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ఇందిరమ్మ ఇల్లులు గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం అందుతున్నాయని రేవంత్ సర్కార్ పది కాలాలపాటు తెలంగాణ పాలన చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు పూర్తిగా విసుగు చెంది ఉన్నారని ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు కానీ సమయంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతి



కోసం కృషి చేస్తుందని వెల్లడించారు. జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీల లో కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేసేలా చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాకేష్ రెడ్డి, తో పాటు సాయిని రవి ,సజ్జు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ క్రీడాకారులకు క్రికెట్ కిట్ల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారులకు ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు మరియు ఇతర క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగుల నవీన్ స్వయంగా క్రీడాకారులకు సామాగ్రి అందజేస్తూ, యువత క్రీడల్లో మరింత ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని ప్రోత్సహించారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు విద్య, వైద్యం తదితర రంగాల్లో అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యతోనే జీవితాలకు వెలుగు

## - అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఆజమ్ అలీ

**సూర్య, హుజురాబాద్**



విద్యతోనే మనిషి జీవితంలో వెలుగు నిండుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేసి విజ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యావేత్త, చమక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ మహమ్మద్ ఆజమ్ అలీ అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో చమక్ ఫౌండేషన్, హిల్ టాప్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రంథాలయశీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్షల రూపాయల విలువైన పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేశామన్నారు. నేటి సమాజంలో గ్రంథాలయాల ఏర్పాటు చాలా ఆవశ్యకమని, నేటి డిజిటల్ ప్రపంచంలో పిల్లలు నుంచి వృద్ధుల వరకు పుస్తక పఠనం తగ్గిపోయి సామాజిక మాధ్యమాలకి, డిజిటల్ స్క్రీన్ కి అలవాటు ఒక వ్యసనంగా మారిందని అన్నారు. పుస్తక పఠనం తగ్గిపోవడం వల్ల సృజనాత్మకత, విజ్ఞానం, సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన తగ్గిందని, విద్యార్థులు అందరూ సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ, పుస్తకాలను పఠిస్తూ మంచి విద్యావంతులుగా ఎదగాలని అన్నారు. మాజీ గ్రామ సర్పంచ్ కొత్త తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... చమక్ ఫౌండేషన్, హిల్ టాప్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని ప్రారంభించడం మంచి శుభ పరిణామం అని అన్నారు. నేటి యువత విద్యార్థులు సావిత్రిబా పూలే, అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హిల్ టాప్ ఎడ్యుకేషన్ సెంటర్ డైరెక్టర్ తౌటం సునీల్, ఉప సర్పంచ్ బండి నరేష్, విద్యార్థులు ఉన్నారు.

# నియోజకవర్గ స్థాయి సిఎం కప్ పోటీలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గ స్థాయి సెకండ్ ఎడిషన్ ఆఫ్ చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలు ఆదివారం హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో 500 మంది క్రీడాకారులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతడుపుల కస్తూరి, మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, విశ్రాంత ఫీజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి చిరుత శ్రీనివాస్, 7 మండలాల ఎస్జీఎఫ్ కార్యదర్శులు శ్రీలత, పోతన శ్రీనివాస్, బి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అందరివాడు

**సూర్య, గొల్లపల్లి**



అంబేద్కర్ అందరివాడని ఆయన అడుగు జాడల్లో నడువాలని బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ ఎస్టీ వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అయన సేవలను స్మరించుకున్నారు. ప్రతి ఆదివారం చేస్తున్న కార్యక్రమానికి ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాలలు వేసి ఘనంగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భముగా భార్గవ రామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గని గౌరవించడం అదృష్టంగా భావిస్తున్నామని, వారు రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసారని, బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించరన్నారు. ముఖ్యముగా ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండాలని నిర్ణయించినాడని, దాని ప్రకారంగా ఈ రోజు ప్రతి మనిషి తన ఓటు హక్కును వజ్రాయుధంగా ఉపయోగించుకొని తనకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవడానికి స్వేచ్ఛ కల్పించినాడనీ, ఆ స్వేచ్ఛను బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల వారు అందిపుచ్చుకొని పేద వర్గాలకు తమ ఓటును వేయవలసిన అవసరం ఉందన్నారు. ఓటును మద్యానికి మాంసానికి మరియు డబ్బులకు అమ్ముకొని మన విలువలను మనమే దిగదార్చుకుంటున్నామన్నారు. ఈ విధానానికి ప్రజలు స్వస్తి చెప్పి, రహస్యమైన ఓటును మెజార్టీ ప్రజలైన బడుగు బలహీన దళిత మైనారిటీ వర్గాలకు వేసుకొని రాజ్యాధికారం సాధించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ హక్కులను మనం కాపాడుకోవాల్సిన అవసరం, రాజ్యాధికారం మనం ఎవరికి బానిసముగాము మన స్వేచ్ఛ స్థాపించుకోవాలనీ, దీనికి మనమందరం కంకణ బద్ధులై అలుపెరుగని పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. అరచేతును అడ్డుపెట్టి సూర్యుని ఆపలేము కలిగి మన బహుజనులు అందరము కలిసి ఐక్య పోరాటాలు చేస్తే ఆ పోరాటాల దెబ్బకు ఆ సూర్యకిరణాల దెబ్బకు మన మీద పెత్తనం చెలాయిస్తున్న అగ్రవర్ణాల వారు పారిపోతారాని, అన్నది సత్యం ప్రజలు మన రాజ్యం కోసం ఓటు అనే పదునైన ఆయుధముతో కొట్లాడాలి సింహం పంజా విసురుతే ఎలా ఉంటుందో ఆ దెబ్బ మనలను దోచుకుంటున్న వర్గాల వారిని ఓటు అనే ఆయుధంతో కొట్టాలి ఓటును డబ్బులకు అమ్ముకుంటే కర్మ ఫలితం అనేది ఒకటి ఉంటుందనీ, ఆ కర్మ ఓటు అమ్ముకునే వారిని శిక్షిస్తుందని, డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలని హితువు పలికారు. ఈ కార్యక్రమం లో గొల్లపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బంగుడపు తిరుపతి, కాల రాజయ్య ముదిరాజ్ తడవేణి మల్లికార్జున, ముదిరాజ్ వీర్ల తిరుపతి, కందుకూరు తిరుపతి, సాహస స్వామి ఓరగంటి భీమరాజ్, సాతల లక్ష్మణ్, రజక మరియు గొల్లపల్లి వెంకటేష్, తొడకొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉద్యోగులకు కౌన్సిలింగ్

**సూర్య, జగిత్యాల అర్బన్**



కన్న తల్లి దండ్రులను పోషించక నిరాదరిస్తున్న కారుణ్య నియామకంపై, మెడికల్ ఇన్ వాలిడేషన్ పై ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటున్న వారు తమ తీరు మార్చుకోక పోతే సంబందించిన నియామక అధికారికి ఫిర్యాదు చేసి ఉద్యోగాలనుంచి సస్పెండ్ లేదా డిస్మిస్ చేయిస్తామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగులను వారి తల్లిదండ్రుల ఫిర్యాదులపై పిలిపించి హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ కొడుకులు తమ తల్లి దండ్రుల పోషణకు సమ్మతించి అసోసియేషన్ కు ఒప్పంద పత్రాలు రాసిచ్చారు. ఈ కౌన్సిలింగ్ లో గౌరి శెట్టి విశ్వనాతం, పి. సి. హన్మంత్ రెడ్డి, ప్రకాష్ రావు, అశోక్ రావు, సంజీవ రావు,ఎం.డి. యాకూబ్ కరుణ పాల్గొన్నారు.

## వైభవంగా చలి బోనాలు

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు ఘనంగా చలి బోనాలను సమర్పించారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది.

## అ "పూర్వ" విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆదివారం స్థానిక 'కేఎన్ " ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాడు విద్యా బోధన చేసిన గురువులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడి వద్ద మినీ హాల్ నిర్మాణం

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ గ్రామంలో హనుమాన్ గుడి వద్ద మినీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు,దాతలు మాదడి సతీష్ రావు,సంబ శ్రీనివాస్,పోలె పర్శారాం, ఏముండ్ల బాలరాజు,పోలె ఐలయ్య,పోలె మహేష్ సహకారంతో మినీ హాల్ కోసం చెత్తు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్యతో పాటు పసికంటి వెంకటేష్,ఏనుగుల ప్రశాంత్,పైండ్ల చందు,పైండ్ల మహేష్ ,శేఖర్ రావు,వెంగళ్ రావు,గోట్ల భూమయ్య,ఐలయ్య,పైండ్ల వేణు,పైండ్ల అనిల్, బొప్పేన శ్రీనివాస్,బొప్పెన అనిల్,సంబ మహేష్,గంగాధర సురేందర్, మొగిలిపాలెం గట్టయ్య సాగరం నాగరాజు,గంగాధర శ్రీకాంత్,ఒల్లెం గంగరాజు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**సూర్య, వెల్గటూర్**

వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ కట్ట రాజరాజేశ్వరస్వామి ఆలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను పలువురు ప్రముఖులు ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఉదయ్ కుమార్, సర్పంచ్ బిళ్లకూరి తిరుపతి, కొండాపూర్‌లోని తమ స్వగృహంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తటిపర్తి శైలేందర్ రెడ్డి వేరువేరుగా మహాశివరాత్రి ఉత్సవాల గోడ పత్రికలు అవిష్కరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 7:15గంటల నుంచి స్వామి వారికి అభిషేక మహోత్సవాలు అర్చకులు అహోబిలం దీపక్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. 16తేదీ సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం10:35గంటల నుండి ఎడ్ల బండ్ల పోటీలను నిర్వహిస్తామని, పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి పావుతులం బంగారం, ద్వితీయ బహుమతి 10 తులాల వెండి, తృతీయ బహుమతిగా8 తులాల వెండి అందజేయనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు. ఈ మహోత్సవాల కు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరు కాను న్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావా లని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్య క్షుడు గంద్ర ప్రతాప్ రావు,నక్క సురేష్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య, ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అన్నదాన సత్రాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు న్యాయమైన, రుచికరమైన భోజనం అందించాలని మంత్రి దేవాలయ అధికారులను ఆదేశించారు. ఆదివారం ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య అన్నదాన సత్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వంట గదిని, భోజనాలను పరిశీలించారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదాన సత్రంలో అందుతున్న భోజనం ఎలా ఉందని భక్తులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నిత్య అన్నదాన సత్రంలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా నిధులు కేటాయిస్తానని మంత్రి తెలిపారు. అందుకు కావలసిన అంచనాలు తయారు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

## బిఆర్ఎస్, బీజెపి పార్టీలకు బిగ్ షాక్

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన ముఖ్య నాయకులు**

**సూర్య, ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్‌తో పాటు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ధర్మపురి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు లశెట్టి మహేష్‌లు తమ పార్టీలకు గుడ్‌బై చెప్పి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాలు, నాయకత్వంపై నమ్మకంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు కొత్తగా చేరిన నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంఫర్ట్ విద్యార్థుల విహార యాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు వైజ్ఞానిక జ్ఞానాన్ని పెంపొందించడానికి విహారయాత్రలో భాగంగా కాకతీయులు పరిపాలించిన ఓరుగల్లు నేటి వరంగల్ పట్టణాన్ని సందర్శించడం జరిగింది. విహారయాత్ర లో భాగంగా కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు నిర్మించిన వెయ్యి స్తంభాల దేవాలయాన్ని, చాళుక్యులు నిర్మించిన శక్తి పీఠం భద్రకాళి దేవాలయాన్ని, గణపతి దేవుడు, ప్రతాపరుద్రుడు, రాణి రుద్రమ దేవి నిర్మించిన అద్భుత శిల సంపద తో నిర్మించిన వరంగల్ కోటను, జూలాజికల్ పార్క్, క్రొత్త హంగులతో నిర్మించిన సుందరమైన మినీ ట్యాంక్ బండ్‌ని సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలకు గత చరిత్ర, రాజుల పాలన, యుద్ధాలు, అద్భుత దేవాలయ నిర్మాణాలు, గురించి వివరించడం జరిగింది. పిల్లలు ఎంతో ఉత్సాహంతో అన్ని విషయాలను తీసుకోవడం జరిగింది. ఈ విహార యాత్రలో పాఠశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, సౌమ్య ఉపాధ్యాయులు లైశెట్టి కుమార్, శిరీష, చంద్రలేఖ, శరణ్యలు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

**సూర్య, మల్లాపూర్**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ లారీ, రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఇసుకను డంపు చేసుకుంటూ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ అనిల్ కుమార్ ఆకస్మిక దాడులు నిర్వహించగా సాతారం శివారులో లారీ, రెండు ట్రాక్టర్లు పట్టుబడగా పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శివ కళ్యాణం

## - ఘనంగా ఆంజనేయస్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విలసిల్లుతున్న జగిత్యాల పురానిపేటలోని ఆంజనేయస్వామి దేవాలయం 17 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ భధ్రకాళి సమేత శ్రీవీరభద్రస్వామి, ధత్తాత్రేయ సహిత సప్త దశ వార్షికోత్సవ ఉత్సవాలు పురానిపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం భక్తుల కోలాహలంతో ఉదయం స్వామి వారలకు పంచామృతాభిషేకశీ భక్తులచే ఘనంగా నిర్వహించారు. ఆలయశీలో పూజారి శ్రీధర శర్మ నాగరాణి, వేద బ్రహ్మనోత్తములు భక్తుల శివణామస్మరణతో అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణన్ని జరిపించారు. శివ, పార్వతుల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి ముస్తాబు చేసిన వేదికపై ఆశీనులను చేసి శివ కళ్యాణన్ని హాజరైన భక్తులమధ్య బజ్జూరి శ్రీలేఖ -సందీప్, ఉప్పుగళ్ల రవీందర్-గంగ దంపతులచే శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం పెళ్లి కానీ యువతీ, యువకుల తరుపున బియ్యం సమర్పించి సుంకు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాత్రి ప్రభల ఊరేగింపు కార్యక్రమం ఆంజనేయస్వామి ఆలయం నుండి గాజుల పోచమ్మ దేవాలయం,విశ్వేశ్వరా ఆలయం, టవర్ సర్కిల్, వైశ్యభవన్, ఎల్ జీ రామ్ లాడ్జి మీదుగా ఆలయం వరకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా కోరిన కోర్కెలు



తిరుతాయని భక్తులు ప్రభలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొత్త ప్రతాప్, నలుమాస్ గంగాధర్, కొయ్యడ రమేష్, గంప వేణు, ఆనంతుల దయకర్, చెట్ల రవీందర్, కొయ్యడ శేఖర్, బట్టు చంద్ర శేఖర్, చెట్ల జానకి, బట్టు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ట్యూషన్ కోచింగ్‌కు మంచి స్పందన..

**సూర్య బోయినపల్లి ..**



మండలం అనంతపల్లి గ్రామంలో కన్నం సుదర్శన్ ఉచిత ట్యూషన్ కోచింగ్ సెంటర్కు విద్యార్థులు నుండి మంచి స్పందన లభించింది. ఆదివారం 50మంది విద్యార్థులకు హాజరైనారని కన్నం సుదర్శన్ తెలిపాడు. ఈ సందర్భంగా గురుకుల విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందజేశారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మండల బీఆర్ఎస్ నాయకులు

**సూర్య వెల్గటూర్**

ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా11వ వార్డు బీఆర్ ఎస్ అభ్యర్థి ఎల్లాల వెన్నెల-శ్రీకాంత్ రెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు వెల్గటూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను కలుసుకొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇచ్చి,కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్లూరి రాంచంద్రం గౌడ్,ప్రధానకార్యదర్శి జూపాక కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, ముగాల సత్యం,రంగు తిరుపతి, తరాల రమేష్,కుదురుపాక అనిల్,గాజుల బనేశ్,ఆగండ్ల మల్లేష్,బత్తిని భరత్,రామిల్ల సనీల్,పొడేటి రవి తదితరులు పాల్గోన్నారు.

## పరిశుద్ధ కార్మికులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య కొడిమ్యాల**

GSR చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడిమ్యాల గ్రామ పంచాయతీకి చెందిన 24 మంది పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా GSR ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలోని పేదలు, కార్మిక వర్గాల సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పరిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారి ఆరోగ్యం, భద్రతపై సమాజం ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి, నాయకులు గుర్రం ప్రవీణ్, చొక్కాల నాగార్జున, రంజిత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీమంత్రి పాటిరాజం జయంతి వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం దివంగత మాజీ మంత్రి పాటిరాజం జయంతిని ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు నాయకులు పాటి రాజం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి,మా అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా, నీటిపారుదల శాఖ మంత్రిగా సేవలందించి ఈ ప్రాంతంలో అనేక జూనియర్ కాలేజీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మానేరు వాగు పై లో లెవెల్ బ్రిడ్జి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన గొప్ప నాయకుడు పాటి రాజం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్స్,నాయకులు కూర సురేష్ అంబేద్కర్ సంఘం నాయకులుమల్యాల రాజవిర్ ఉపేందర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**- మా అనాథ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణి**

దివంగత మాజీమంత్రి పాటిరాజం జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు.

## ఒక్క రోజు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**- జెఏసి సంఘాల పిలుపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సిహెచ్ పి లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ ఏర్పాటు చేయగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు,శ్రీనివాస రావు(ఐఎన్టీయూసీ), టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, సిఐటియు ఆర్జీ-3 సెక్రటరీ కొమురయ్య హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు, నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సింగరేణికి చెల్లించాల్సిన అప్పు సుమారు 47 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, బొగ్గు తీసే పనుల్లో పర్మనెంట్ కార్మికులనే నియమించాలని, నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని, ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె లో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, బ్రాంచ్ సెక్రటరీ ఏంఆర్ సి రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటి రావు, అడ్రియాల ఫిట్ సెక్రటరీ గంగాధర్, ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ సురేష్, సిహెచ్ పి ఫిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్, జీఎం చర్చల కమిటీ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, సేఫ్టీ మరియు వర్క్ కమిటీ మెంబర్స్, క్యాంటీన్, టెంపుల్ కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్థలలో పారదర్శకత జవాబుదారితనం పెంపొందించేది స.హ.చట్టం

**- రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఆదివారం రోజున పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలలో పారదర్శకత జవాబు దర్శనం పెంపొందించేది సమాచార హక్కు చట్టం అని తెలిపారు సమాచార హక్కు చట్టం అక్టోబర్ 12 .2005 సంవత్సరం నుండి భారత దేశము అంతట అమలులోకి వచ్చిందని అన్నారు పౌరులు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని అధికారికంగా అభ్యర్థించడానికి ఇది ఒక సాధనమని అన్నారు దీనివల్ల అవినీతిని తగ్గించడం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం మరియు ప్రభుత్వ విధుల్లో పారిదర్శకతను తీసుకురావచ్చని తెలిపారు గృహహింస చట్టం డైల్ 100 నిర్బంధ విద్య చట్టం మరియు ఇతర మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జోనల్ సెక్రెటరీ నరసయ్య జగిత్యాల జిల్లా సెక్రెటరీ సామర్ల గంగాధర్ భాగ్యలక్ష్మి జిల్లా సెక్రెటరీ ఈసీ నెంబర్ ఎస్ విజయలక్ష్మి ఎం లక్ష్మీనారాయణ రామ్ కిషన్ జి ప్రశాంత్ మురళీధర్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## అధికారం లేదు.. అభివృద్ధి ఎలా చేస్తావ్?

**- కేటీఆర్‌పై బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి ఫైర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్రంలో అధికారమే లేదు, మరి ప్రజలకు అభివృద్ధి చేస్తాననిఎలా మభ్యపెడుతున్నావని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.గత పదేళ్ల పాలనలో సిరిసిల్లలో కనీసం ఐదు రోజులు కూడా సరిగ్గా గడపని కేటీఆర్, ఇప్పుడు ఓటమి భయంతోనే ఇక్కడ మకాం వేశారని గోపి ఎద్దేవా చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతే సిరిసిల్ల నుంచి పారిపోవాల్సి వస్తుందన్న ఆందోళన కేటీఆర్‌లో కనిపిస్తోందని విమర్శించారు. అధికారం లేని బిఆర్ఎస్ పార్టీతో ఎలాంటి అభివృద్ధి జరగదని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.బిఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు ప్రజలకు ఎలా అభివృద్ధి చేస్తారు? ఎమ్మెల్యేలకు ఏమైనా ప్రత్యేక నిధులు ఉన్నాయా?" అని గోపి ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా గత రెండేళ్లుగా సిరిసిల్లలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని ఆరోపించారు. నిధుల కోసం ముఖ్యమంత్రే ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు.?ప్రస్తుతం మున్సిపాలిటీలు కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. సిరిసిల్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన కేటాయింపులను ఆయన వివరించారు:

?అమృత్ పథకం కింద తాగునీటి పనుల కోసం 104 కోట్లు,

?పట్టణ అభివృద్ధి అభివృద్ధి పనుల కోసం మరో 14 కోట్లు సిరిసిల్ల మున్సిపాలిటీకి విడుదలయ్యాయి అన్నారు.?కేంద్ర నిధులతో జరుగుతున్న పనులను చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## గుండెపోటుతో యువ రైతు మృతి

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో గుండెపోటుతో ఓ యువ రైతు మృతి చెందిన విషాద ఘటన ఆదివారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన తుమ్మల స్వామి (36) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శనివారం తన పొలం వద్ద వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని సాయంత్రం ఇంటికి చేరుకున్న స్వామి, భోజనం అనంతరం నిద్రకు ఉపక్రమించాడు. ఆదివారం ఉదయం భార్య పావని నిద్రలేపేందుకు ప్రయత్నించినా స్పందించక పోవడంతో స్థానికులు పరిశీలించగా నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారణ అయ్యింది.మృతుడికి భార్య పావని, కూతురు శ్రేష్ఠ ఉన్నారు. కుటుంబానికి ఏకైక ఆదారమైన స్వామి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సర్పంచ్ అరవింద్ రావు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# దేశానికి అన్నం పెట్టే రైతుకు యూరియా యాప్ తెచ్చిన కష్టాలు

## - లైన్‌లో నిలబడితే దొరికిన యూరియా...- యాప్‌లో అయితే 10 నిమిషాల్లోనే గల్లంతు...!

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కేంద్రంలో యూరియా సరఫరాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు ఊరట కలిగించాల్సింది పోయి, కొత్త తిప్పలుగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో లైన్‌లో గంటల తరబడి నిలబడితే కనీసం రెండు యూరియా బస్తాలు అయినా దొరికేవని, ఇప్పుడు యాప్ ద్వారా బుకింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే యూరియా బస్తాలు అయిపోవడం బాధాకరమని రైతులు చెబుతున్నారు. యాప్ ద్వారా యూరియా బుక్ చేయాలంటే స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ అవగాహన అవసరం అవుతుందని, చదువు లేని, టెక్నాలజీపై అవగాహన లేని రైతులు తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. అన్ని చదువుకొని ఫోన్‌లో యాప్ బుకింగ్ చేయాల్సి వస్తే, రైతు వ్యవసాయం ఎందుకు చేయాలి అంటూ కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఎవరికైనా ఫోన్ ఇచ్చి యాప్‌లో యూరియా బుక్ చేయాలంటే సైబర్ మోసాల భయం వెంటాడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేటి రోజుల్లో సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో, యాప్‌ను ఆసరాగా చేసుకుని అమాయక రైతులను మోసం చేసే అవకాశం ఉందని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు యాప్‌లపై అంత అవగాహన ఉండదని అన్నారు. అలాంటి రైతులను దృష్టిలో పెట్టుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం అన్యాయం అని రైతులు అభిప్రాయపడుతున్నారు. యాప్ విధానంతో పాటు పాత విధానంలోనూ యూరియా సరఫరా కొనసాగించాలని, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే లక్ష్యం

**సూర్య, వీణవంక**



బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే వాయిస్-4 సంస్థ లక్ష్యమని ఫీల్డ్ కోఆర్డినేటర్ బి. బిందు తెలిపారు. పిఎం శ్రీ టిజిఎంఎస్ ఘన్ముకుల వీణవంక పాఠశాలలో వాయిస్ ఫోర్ సంస్థ ఫౌండర్ అనూష భరద్వాజ్ ఆధ్వర్యంలో హర్ వాయిస్ దిశా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2 నుండి వ 11 తేది వరకు 7, 8, 9 తరగతుల 104 మంది బాలికలకు మెలుకువలు, నడవడిక, సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ బిందు తెలిపారు. మనల్ని మనం ఎలా రక్షించుకోవాలని, మేధాశక్తిని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో బాలికలు ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాయిస్-4 సంస్థ అనేక రూపాలలో కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ బిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటి ఏర్పాటు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేశవపట్నం పరిధిలోని వంకాయగూడెం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీని శ్రద్ధాభక్తులతో ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్తలుగా తణుకు విజయ, కీ.శే. పట్టాభిరాములు వ్యవహరిస్తున్నారు. కమిటీ చైర్మన్ లుగా నార్ల శ్రీనివాస్, తణుకు గౌతమ్, తణుకు హరికృష్ణను నియమించారు. గ్రామ సర్పంచ్ వెన్నం మల్లేష్‌ను గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తణుకు ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా చింతం సత్యనారాయణ, మర్యాల శ్రీనివాస్, మర్యాల చంద్రగుప్త నియమితులయ్యారు. గాజుల శ్రీనివాస్ కోశాధికారిగా, బొంగోని శ్రీనివాస్ (దివ్య బుక్ స్టాల్), ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. సహాయ కార్యదర్శులు, ప్రచార, మీడియా కార్యదర్శులు, సలహాదారులు, కార్యవర్గ సభ్యులతో కమిటీని విస్తృతంగా రూపొందించారు. ఆలయ అర్చకులుగా పాలోజు సుమన్ శాస్త్రి సేవలందించనున్నారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటి సభ్యులు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా...

**- యువకుడికి తీవ్ర గాయాలు**

**సూర్య, వీణవంక**



మొరం తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన కోర్కల్ - జంగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... గ్రామానికి చెందిన కనవేన కుమార్ (24) ట్రాక్టర్‌పై మొరం తరలిస్తుండగా ప్రమాదవశాత్తు అది బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కుమార్ శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సమాచారం అందించగా, వీణవంకకు చెందిన 108 వాహనం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుంది. వాహన ఈఎంటి ఐలవేణి కుమారస్వామి, పైలట్ చిలుమల దేవయ్య బాధితుడికి వాహనంలోనే ప్రాథమిక అత్యవసర చికిత్స అందించి, పరిస్థితి విషమించకుండా జాగ్రత్త పడ్డారు. అనంతరం బాధితుడిని జమ్మికుంటలోని ఆదిత్య ఆసుపత్రికి తరలించారు. అయితే కుమార్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం అక్కడి వైద్యుల సూచన మేరకు వెంటనే వరంగల్‌కు తరలించారు. ప్రస్తుతం బాధితుడు వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## చేనేత కుటుంబానికి చేయూత

**సూర్య, వీణవంక**



ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు ఆదివారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వేముల శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు చెక్కును అందించడం జరిగింది. గత పది సంవత్సరాల నుండి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలలో విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను వికలాంగుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి జైపూర్ ఫుట్‌ను పెట్టించడం జరుగుతుందని అన్నారు. ఉచిత ఐ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉండి జన్మభూమికై మమకారం చూపిస్తున్నటువంటి నరహరి ఐఏఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, అందె కుమార్, నామని విజెందర్, ఉత్తమ రైతు నామని అన్నారావు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం

**సూర్య గంగాధర**

గంగాధర మండల ఉప్పరమాల్యాల గ్రామంలో గత మూడురోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నాయకులు వోడ్నాల యగ్నేష్, రంగారావు పల్లి సర్పంచ్ శంకరయ్య, యువ నాయకుడు ఠాగూర్ కలిసి బహుమతులు అందించారు. క్రికెట్ లో 6 టీమ్స్ పాల్గొనగా మొదటి బహుమతి శ్రీహరి సోల్జర్స్ రెండోవ బహుమతి లడ్డు 11 టీమ్ నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ,చెక్కబండి ప్రశాంత్ రెడ్డి ,బెజ్జంకి కిరణ్,దూలం ప్రవీణ్, కమాటం శ్రీనివాస్, బిట్టు, గుండ్ల సందీప్, పాల్గొన్నారు. పిల్లి మహేష్, బీమా హరీష్, సాయి, మోతె మధు రెడ్డి, మధు, అంజి, వంశీ, విజయ్, పవన్, అరుణ్,మరియు క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



## అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోండి

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కొక్కెర కుంట గ్రామంలో గతంలో ఉన్న మాజీ సర్పంచ్ ఉమ్మెంతల అభిషేక్ రెడ్డి ఎమ్ జిఎన్ ఆర్ఇజిఎస్ పనులలో భాగంగా మట్టిని అక్రమంగా తన సొంత భూములకు తరలించారని గ్రామ సర్పంచ్ జాడి శారద బుచ్చిబాబు ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రావణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. అక్రమంగా మట్టి తరలించిన మాజీ సర్పంచ్  పై విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి జాడి శారద బుచ్చిబాబు ఉపసర్పంచ్ వేముండ్ల కుమార్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రామడుగు మండల కుమ్మరి సంఘం ఎన్నిక

**సూర్య రామడుగు**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కుమ్మరి సంఘం కార్యవర్గ సమావేశం మండలంలోని కొక్కెర కుంటలో ఆదివారం సమావేశమై కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. రామడుగు మండలఅధ్యక్షులుగా రాపోలు అంజయ్య ప్రధానకార్యదర్శి పోచంపల్లి నరేష్ ఉపాధ్యక్షులు ఎనగంటి రాజమల్లు గౌరవ అధ్యక్షులుగా వరు కోలు రాజమల్లయ్య సంయుక్త కార్యదర్శి విలాసాగరం మల్లేశం కోశాధికారి ఉప్పునూటి శేఖర్ ప్రచార కార్యకర్యధర్శు లుగా ఇటిక్యాల స్వామి ఇటిక్యాలఅజయ్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు నార్ల పురం చంద్రమౌళిప్రధాన కార్యదర్శి కోరెపు సత్య నారాయణఉపాధ్యక్షలు ఇటిక్యా ల రాజయ్య గౌరవ అధ్యక్షులు తొరి కొండ నారాయణఆర్థిక క కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మి నారాయణ,ప్రతినిధులు గంగాధర మల్లేశం నేదునూరి కన కయ్య య్య(రిటైర్డ్ టీచర్) చంద్రయ్య, రామడుగు మండలంలోని 23 గ్రామాల కుమ్మరి సామాజిక వర్గీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేతాజీ యూత్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత


**సూర్య తిమ్మాపూర్**



మహాత్మనగర్ గ్రామపంచా యతీ సపాయి కార్మికు రాలు కాశిపాక వజ్రమ్మ భర్త కాశిపాక వెంకటి ఇటీవల మరణించగా   వారి కుటుంబాన్ని పరామర్శించి 25kg ల బియ్యం అందించడం జరి గింది. వారి కుటుంబానికి మనో ధర్యాన్ని కలిగించాలని అభగవంతుణ్ణి కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో రాంబాబుకు ప్రతిష్టాత్మకమైన హానర్ గుర్తింపు

**సూర్య జమ్మికుంట**




సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం నిర్వ హించిన కార్యక్ర మంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు ప్రతిష్టాత్మకమైన హానర్ ధ్రువీకరణ పత్రం సాధిం చారు ఫోటోగ్రఫీలో పలు అంశాల్లో రాంబాబు ఉత్తమ ప్రతిభను ఎస్ ఏ పి గుర్తించింది సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, జె ఎన్ యు హెచ్ ఓ డి ఏ ఆర్ కమల్ రాయ్, ఎంసీ శేఖర్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ జాతీయ అధ్యక్షుడు జి ఆర్ సత్యనారాయణ, ఏకే అగర్వాల్‌లు రాంబాబుకు హానర్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు గతంలోనూ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన పలు ఫోటోగ్రఫీ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాంబాబు ఉత్తమ ప్రతిభతో పలు అవార్డులు సాధించారు. ఈ సందర్భంగా రాంబాబును పలువురు ఫోటోగ్రాఫర్లు అభినందించారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 9 ఫిబ్రవరి 2026

# రాజారాం పటేల్ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో ఆదివారం సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ రాజారాం పటేల్ విగ్రహ ఆవిష్కరణ,చేసి అనంతరం మాట్లాడుతూ దాదాపు 200 ఎకరాల భూమిని రాజారాంపల్లి గ్రామ అభివృద్ధికోసం గ్రామ అన్ని వర్గాల ప్రజలు నివాస ఉండేందుకు ఆయన సొంత స్థలాన్ని రాజారాంపల్లి గ్రామానికి కేటాయించి ఇక్కడ ఉన్నటువంటి రైతాంగానికి సాగునీరు విషయంలో గాని వ్యవసాయ అవసరాలకు అన్ని విధాల ప్రోత్సాకారంగా ఉన్న వ్యక్తి సుమారు 1858వ సంవత్సరము జన్మించి 1940 సంవత్సరంలో స్వర్గీయులు అయినారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, గొప్ప మహనీయుడు ఈ దేశంలో గొప్ప స్థాయిలో ఇంత గొప్ప కార్యక్రమంలో భాగంగా వారి



వంశీయులు అందరు కూడా ఒకరిగా ఉండడం గొప్ప విషయం, నాకు రాజారాంపల్లి అంటే ఉన్నప్పటి నుంచి ఈ నియోజవర్గానికి రాజారాంపల్లి గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది, అని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.ఏలేటి వారసులు గ్రామానికి ఏ అవసరం వచ్చినా మేమున్నా మాకు సంబంధించిన భూములు గాని ఏ అవసరం ఉన్నా తీరుస్తామని ముందుకు వస్తున్నారు ఈ ఇంతటి ఉన్నతమైన ఆశయాలు ఉన్న వారి వంశీయులను అభినందించక తప్పదు అలాగే ప్రజలందరికీ చుట్టుపక్కల గ్రామాలు ఉన్న సాగునీరు తాగునీరు కొన్ని కాలువలలు తవ్వించిండు అనేక అభివృద్ధి పనులు చేశాడని, అని అన్నారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,రాజరాంపల్లి సర్పంచ్ సంగ రమేష్, ఉప సర్పంచ్ జానీ, సర్పంచ్ జి రెడ్డి మహేందర్ రెడ్డి,గొల్లపల్లి మల్లేశం, ఆవుల తిరుపతి, బాలసాని మల్లేశం, పడిద మొగిలి, కందికట్ల రాజేష్, కోడిపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గుండ సదానందం, ఆవుల మల్లేశం,చిలుక లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే పలు విభాగాల కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కారిం చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్. టి.యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కొత్తగూడెంలో డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి) కి వినతి పత్రం అందచేశారు. ఆర్జీ-3 లో కాంట్రాక్ట్ ఆఫీస్ బాయ్స్ టెండర్ లు ఏడుగురు కార్మికులను కుదించడాన్ని మానుకోవాలని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ టెండర్ లో కార్మికులను తగ్గించడాన్నీ మానుకోవాలని, యధావిధిగా పాత పద్ధతిలో టెండర్ లను కొనసాగించాలని, అర్జీ -3 సెక్యూరిటీ కార్మికులకు ఖాకీ యూనిఫాం ఇవ్వాలని కోరారు. అదే విధంగా నర్సరీ టెండర్ లలో సి.ఎం.పి.ఎఫ్, కనీస వేతనాలు, బోనస్, వైద్యం చట్ట బద్ద హక్కులు అమలు అయ్యే విధంగా టెండర్ లు పిలవాలని కోరారు. భూపాలపల్లి సులబ్ కార్మికులకు, అర్జీ-3 లోని ఓసీపీ -2 లో సి-గ్రూప్ కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన లాభాల వాటా రూ.5500/ - వెంటనే చెల్లించాలని సింగరేణి వ్యాప్తంగా 213 మంది ఉన్నటువంటి సులభూ కార్మికులకు రావాల్సిన వి.డి. ఏ ఏరియర్స్ చెల్లించాలని జి.ఎం. సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, కార్మికులు రాకేష్, సంఘర్ష్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కొడిమ్యాల బస్టాండ్ ఆవరణలో వృద్ధుడి మృతి

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గుండెపోటుతో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఘటనతో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో విషాద వాతావరణం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు, కొడిమ్యాల మండలం సంద్రాలపల్లి గ్రామానికి చెందిన ఇత్నవేని చిన్న శంకరయ్య (వృద్ధుడు) ఇటీవల అస్వస్థత కు గురయ్యాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్లేందుకు కుటుంబ సభ్యుల తో కలిసి కొడిమ్యాల బస్టాండ్‌కు వచ్చాడు. బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఛాతి నొప్పితో కుప్పకూలి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది వృద్ధుడిని పరిశీలించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

## కొత్తపల్లి గ్రామపంచాయతీకి వాటర్ డిస్పెన్సర్, ప్యాన్లు వితరణ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి గ్రామానికి చెందిన చీర్ల వంచ దుబ్బరాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాస్, రాజేష్ లు రూ. 10వేలు విలువగల ఆక్వా వాటర్ డిస్పెన్సర్, మెడ ఎల్లయ్య జ్ఞాపకార్థం డాక్టర్ మెడ మహేష్, మెడ భాస్కర్ లు మూడు సీలింగ్ ప్యాన్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ వార్డు సభ్యులు, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**




కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయా లని ఈ నెల 12వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ పిలుపుని చ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖని ఐఎఫ్ టీయు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సమ్మె వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. విద్యుత్ సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకో వాలని కోరుతూ ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశం లో ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, జీ. మల్లేశం, ఎం.దుర్గయ్య, టీ. రాయమల్లు, డి.బుచ్చమ్మ, బండ పద్మ, ఎడ్ల రవికుమార్, ఎం.కాంత య్య, ఎం.కొమురయ్య, పాల్గొన్నారు.

## పల్లె వైద్యం ఒంటిపూటే

**- క్షేత్ర స్థాయిలో కొరవడిన పర్యవేక్షణ**

**- లీవ్ లో లేరు.. మధ్యాహ్నం విధుల్లో లేరు**

**సూర్య మల్లాపూర్**

చిన్నపాటి వైద్యానికి మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రయోజనమే లేకుండా పోయింది. మండలంలోని పల్లె దవఖానాలకు నియమించిన ఎంఎల్ హెచ్ పి లు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వారికి సంబంధించిన పల్లె దవఖానాలో విధులు నిర్వహించాల్సి ఉండగా క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి వుంది. అయితే మండలంలోని మూడు పల్లె దవఖానాల్లో శనివారం మధ్యాహ్నం నుండి ఎంఎల్ హెచ్ పి లు అందుబా టులో లేకపోవడంతో వైద్యసేవలకు వచ్చిన ప్రజలు నిరాశాతో వెనుదిరిగా రు. ఉదయం విధులకు హాజరై ఫోటో అప్లోడ్ చేసి మధ్యాహ్నం అందుబా టులో లేకపోవడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై మండల వైద్యాధికారి ని వివరణ కోరగా ఆ ముగ్గురు అఫిషియల్ గా లీవ్ తీసుకోలే రు. కాని మధ్యాహ్నం పర్మిషన్ తీసుకుని వెళ్లారని చెప్పుకొచ్చారు. పర్మిషన్ తీసుకుని వేడుకల్లో పాల్గొనట్లు సమాచారం. మండలంలో ఆయా గ్రామాల కు విడతలుగా విధులు నిర్వహిస్తున్న ఎంఎల్ హెచ్ పి లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు మళ్లీ స్థానిక అర్ఎంపి, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇలా మధ్యాహ్నా మే విధుల నుండి వెళ్లిపోవడం మొదటిసారెం కాదు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలకు వైద్యం అందు బాటులో వుండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## దుబాయ్ లో కంచర్ల యువకుడి మృతి

**సూర్య వీర్నపల్లి**



అప్పుల బాధతో వీర్నపల్లి మండలం కంచర్లకు చెందిన వరికుప్పల రాకేష్ (24) దుబాయ్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాకేష్ ఏడాది కిందట ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళాడు. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపం చెంది శనివారం ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. దుబాయిలో ఉన్న అతని స్నేహితులు మీడియాకు తెలియజేశారు. రాకేశ్ దుబాయ్ లో మృతి చెందడంతో కంచర్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, మృతదేహాన్ని స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

## 108 ఉద్యోగులకు ఘన సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



108 అంబులెన్స్ సేవల్లో విధులు నిర్వహిస్తూ పోటీ పరీక్షలకు హాజరై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉద్యోగులకు జిల్లా 108 అంబులెన్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దాసారం సంపత్, ప్రధాన కార్యదర్శి పడిదం కుమార్ లు ఆదివారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.108 అంబులెన్స్ సేవల్లో 18 సంవత్సరాల పాటు ఎమర్జెన్సీ టెక్నీషియన్‌లుగా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడిన ఈఎంటి అబ్దుల్ చాంద్, పులి మధు, మెరుగు సంపత్, మోతే కనకయ్యలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం 108 ఉద్యోగులందరికీ గర్వకారణమని సంఘ నాయకులు పేర్కొన్నారు.సేవలతో పాటు కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించడం అభినందనీయమని, ఇది మిగిలిన ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా 108 ఉద్యోగులు దాసారం సంపత్, పడిదం కుమార్ రాజు, రఘుపతి, శ్రీనివాస్, కారంగుల సంపత్, అభిరామ్, అనిల్, సతీష్, గద్దల స్వామి, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శాతవాహన జూనియర్ కళాశాల 2001-2003 లో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు సోమవారం హుజురాబాద్ పట్టణ శివారులోని విశేష ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా 25 సంవత్సరాల క్రితం తాము చదువుకున్న రోజులను కళాశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకుల గురించి వారు స్మరించుకున్నారు. అప్పుడు అధ్యాప కులు చెప్పిన మంచి విషయాలతో తాము ప్రయోజకులమయ్యామని గర్వంగా వివరించారు. అప్పటి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లారావు, రావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలి

**-ఈనెల 12న దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేద్దాం**

**-భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పొత్తూరి రాజం**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పొత్తూరి రాజం అధ్వర్యంలో కరపత్రలను కార్మిక సంఘాల నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. వీబీజీ రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు కార్మిక, రైతువ్య తిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలన్నారు.ఈనెల 12న దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గుంటూకు నరేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ మండల అధ్యక్షులు దేవయ్య, బుస రాజం, మండల కార్మిక నాయకులు మల్లారపు చంద్రయ్య, గంగి పల్లి అంజయ్య, పోచయ్య, దేవ రాజు, రాజయ్య, రాజు, నర్సయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.